కర్నూలు | నంద్యాల
వార్త
9 ఏప్రిల్, 2025 బుధవారం పేజీలు 4


# జాతీయరహదారి నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలి

**- ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించిన మంత్రి బిసి.జనార్దన్‌రెడ్డి**

**నంద్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త ప్రతినిధి**

నెల్లూరు జిల్లాలోని సీతారామపురం-కావలివరకు 107కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న 167బి(జి) జాతీయరహదారి నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దన్‌రెడ్డి ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. నెల్లూరు జిల్లా కావలి పర్యటనకు వచ్చిన మంత్రి బిసి.జనార్దన రెడ్డికి జిల్లాసరిహద్దులో నేషనల్‌హైవే విజయవాడ డివిజన్, ఒంగోలు డివిజన్ అధికారులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఆర్‌అండ్‌బి అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి బిసి.జనార్దన్‌రెడ్డి, 167(జి)జాతీయ రహదారి అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ రహదారి ఫేజ్-1 పనుల్లో భాగంగా సీతారాంపురం నుంచి దుత్తలూరు వరకు 36కిలోమీటర్ల మేర భూసేకరణ పనులు పూర్తి కావడంతో ఇప్పటికే పనులు ప్రారంభించినట్లు మంత్రికి ఆర్‌అండ్‌బి అధికారులు తెలిపారు. ఫేజ్-2 పనుల్లో భాగంగా దుత్తలూరు నుంచి వయా ఇంజమూరు మీదుగా కావలివరకు చేపడుతున్న రోడ్డు నిర్మాణానికి సంబంధించి 70శాతం భూసేకరణ ఇప్పటికే పూర్తయిందన్నారు. మరో 30శాతం భూసేకరణ పెండింగ్‌లో ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మిగిలిన 30శాతం భూసేకరణ పనులు పూర్తి చేసి త్వరగా పనులు ప్రారంభించాలని మంత్రి బిసి.జనార్దన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.



## సర్వజన ఆసుపత్రిని.. కార్పొరేట్‌స్థాయిగా అభివృద్ధి చేస్తాం

**-మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్తః**

కర్నూలు ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి కార్డియాలజీ విభాగాలలో కొత్త 2డి ఏకో కలర్ డాప్లర్ మిషన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖ మం త్రి టీజీ భరత్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పాల్గొన్నారు. మంగళవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటి ఆసుత్రిలో మంత్రి టీజీ భరత్ కార్డియాలజి విభాగంలో రూ.61 లక్షల విలువ చేసే గుండెకు చెందిన సమస్యలను పసిగట్టె కొత్త 2డి ఏకో కలర్ డాప్లర్ మిషన్‌ను ప్రారంభించారు. కార్డియాకు క్యాత్‌ల్యాబ్‌ను సందర్శించి అక్కడి సౌకర్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ 2డి ఏకో డాప్లర్ మిషన్ వల్ల ఒకనెల వయసు ఉన్న శిశువుకు ఉన్న గుండె సంబంధిత సమస్యలను కనుగొనే అవకాశం ఉంటుందని దీని వల్ల చాల ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడి ప్రజలకు అవసరమైన చాల వైద్యసదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మన రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు న్నప్పటికి వాటిని అధిగమిస్తు సరికొత్త వైద్యపరికరాలు ఈఆసుపత్రికి సమకూర్చుకుంటూ 2029 సంవత్సరం నాటికి కర్నూలు సర్వజన ఆసుపత్రిని పూర్తిస్థాయి కార్పొరేట్‌స్థాయిలో ఆసుపత్రిని అభివృద్ధిచేస్తామని తెలిపారు. సమావేశానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, ప్రొఫెసర్ డా.చంద్రశేఖర్, డిప్యూటి సూపరింటెండెంట్ శ్రీరాములు, డా.సీతారామయ్య, సిఎస్ఆర్ఎంఒ డా.వెంకటేశ్వర్‌రావు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్



# యువకులే.. టార్గెట్..!

- మండలంలో జోరుగా ఆన్‌లైన్ బెట్టింగ్
- ఆకర్షితులై చెడువ్యసనాలకు బానిసలవుతున్న యువత
- అప్పులపాలై దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు
- రెచ్చిపోతున్న బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు
- నియంత్రించలేకపోతున్న అధికారయంత్రాంగం



**మండలంలోని రూరల్ ప్రాంతాల్లో ఒకప్పుడు జూదమంటే ఒక ప్రాంతంలో నిర్వహిస్తే డబ్బులు పెట్టి ఆడేవారు. నేటి అధునిక స్మార్ట్‌ఫోన్ యుగంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం పల్లెలకు ప్రాకింది. ఆన్‌లైన్ బెట్టింగ్ క్రికెట్, కెపిఎల్, కబడ్డీ, పేకాట, ఇతర జూదాలు ఏవైనా సరే యువకుల ప్రాణాల బలిగొంటూ కుటుంబాలు నాశనం చేస్తున్నాయి. ఒకప్పుడు విదేశాల్లో, నగరాల్లో అందుబాటులో ఉన్న ఈ ఆన్‌లైన్ జూదం స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యంతో మారుమూల పల్లెలకు చేరాయి. పైకి కనిపించకుండ చాపక్రింద నీరులా ఆన్‌లైన్ జూదంలో వేలకువేలు మాయమవుతుండటంతో పలువురు యువకులు లక్షల్లో అప్పులపాల వుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోయి అప్పులపాలైన వారు ఎటు పోలేక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

ప్రస్తుతం ఆలూరు మండలం రూరల్‌లో జరుగుతున్న తతంగం ప్రధానంగా ఆదోని, యమ్మిగనూరు, కర్నూలులో ఫోన్‌లో బెట్టింగులు జరుగడంతో వారు రాత్రి బెట్టింగ్ ఆడి ఉదయం ప్రైవేటు బస్సులకు లావా దేవీలు జరుగుతున్నట్లు సమాచారం. సులభంగా డబ్బు సంపాదనే ధ్యేయంగా బెట్టింగులకు అడుగులేస్తున్న యువకులు అప్పులపాలై రోడ్డున పడుతున్నారు. క్రికెట్‌ను క్రీడలా చూడాల్సిన విద్యార్థులు దీనిని బెట్టింగ్‌కు వ్యసనంగా మార్చుకుంటు న్నారు. మ్యాచ్ జరిగే సమయంలో యువత చేతిలో డబ్బులేకపోతే తల్లిదండ్రులు ప్రేమతో ఇచ్చిన ద్విచక్రవాహనాలు, సెల్‌ఫోన్‌లు, బంగారుగొలుసులు తాకట్టుపెట్టి బెట్టింగ్ కాస్తున్నారు. ఎన్నో ఆశలతో కొన్ని జట్లపై బెట్టింగ్‌కు దిగుతూ యువత చేతులు కాల్చుకుంటున్నారు. కాగా ఈ వ్యవహారమంతా ఆన్‌లైన్‌తో పాటు ఇటు ట్రాన్స్‌ఫోర్ట్ వాహనాల్లో జరుగుతుండటంతో విషయం బయటకు పొక్కడం లేదు. ఈ నేరాన్ని అడ్డుకుందామని పోలీసులు ప్రయత్నించినా చిన్న సాక్ష్యం దొరకడం లేదని చెప్పవచ్చు. వాట్సాఫ్, షేరింగ్, ఆన్‌లైన్‌లో మనీట్రాన్స్‌లేషన్, ట్రాన్స్‌ఫర్, టాస్ గెలిచిన దగ్గర నుంచి బాలు రన్, వికెట్ ఒక్కొదానికి ఒక్కొరేటు ఉంటుంది. సిక్స్‌లు, ఫోర్‌లకు వేలుగా సాగుతున్న ఆన్‌లైన్ క్రికెట్ మాఫియా బెట్టింగ్ దందా ఇటు ప్రక్కన ఉన్న బళ్లారి నుంచి అటు కర్నూలువరకు జోరుగా సాగించే ముఠాలు తాజాగా ఐపిఎల్ సీజన్లో మరింత స్పీడు పెంచాయి. రేటింగ్ సాధారణంగా బెట్టింగ్ మ్యాచ్‌లో పాల్గొంటున్న జట్లకు బలాబలాను బుక్కీలు ఇస్తున్నారు. బలంగా ఉన్న జట్టుకు తక్కువ రేటు బలహీన జట్టుకు ఎక్కువ రేటు ఇస్తూ యువత జీవితాలతో ఆడుకుంటున్నారు. ఉదాహరణకు బంగ్లాదేశ్-ఆస్ట్రేలియా జట్టు ఆడుతున్నప్పుడు బంగ్లాదేశ్ జట్టుకు 150రేటింగ్, ఆస్ట్రేలియాకు కేవలం 40 రేటింగ్..

• వివరాలు 2లో

## ప్రజల శాంతిభద్రతలే మాకు ముఖ్యం

**- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్**

**వెల్దుర్తి,ఏప్రిల్8,ప్రభాతవార్త**

ప్రజల శాంతిభద్రతలే మాకు ముఖ్యమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ అన్నారు. మండలం లోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ సందర్శించారు.తెదేపా కార్యకర్త గిరినాథ్ చౌదరి హత్య అనంతరం గ్రామాన్ని వదిలిన వైకాపా మద్దతుదారులు హైకోర్టు ఉత్తర్వుల మేరకు పోలీసుల రక్షణతో సోమవారం గ్రామంలో వారి ఇళ్లకు చేరుకున్నారు.అయితే గ్రామంలో చోటుచేసుకున్న సంఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.దీంతో పోలీస్ ఉన్నతాధికారులు గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటుచేసి బందోబస్తు చేపట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.ఈ విషయంపై జిల్లా ఎస్పీ స్పందించి గ్రామంలో పోలీస్‌సిబ్బందితో కలిసి తిరిగారు.ఇరువర్గాల వారితో జిల్లా ఎస్పీ మాట్లాడారు.గ్రామంలో ప్రశాంత వాతావరణంకు సహకరించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.హత్య అనంతరం జరిగిన పరిణామాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వెల్దుర్తి సర్కిల్ కార్యాలయానికి జిల్లా ఎస్పీ చేరుకొని సిబ్బందితో కాసేపు సమావేశమయ్యారు.వారికి పలు సూచనలు చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని వదల వద్దన్నారు.ఈ కార్యక్రమం లో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్,కర్నూలు వన్‌టౌన్ సిఐ రామయ్యానాయుడు,స్పెషల్‌బ్రాంచ్ సిఐ తేజోమూర్తి,ఎస్సై ఖాజావలి,వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు,ఎస్సైలు అశోక్,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి.. కృషి..!

**: జిల్లా సమీక్షా మండలి సమావేశంలో మంత్రి నిమ్మల**



**కర్నూలు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

చారిత్రాత్మకమైన కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం నిర్వహించారు. సమీక్షలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, పత్తికొండ ఎమ్మెల్యే కే. ఈ.శ్యామ్ బాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కర్నూలు జిల్లా తలమానికం అన్నారు... ఏ జిల్లా అయినా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా వ్యవసాయం, రహదారులు, పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు లా అండ్ ఆర్డర్ ఉండాలన్నారు. ఈ కోణంలో కర్నూలు జిల్లాను అభివృద్ధి పథం లో నడిపించేందుకు ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు.. ఇందులో భాగంగానే కర్నూలు జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు... అదే విధంగా డ్రోన్ హబ్ గా కర్నూలు జిల్లాను తీసుకోవడం జరిగిందన్నారు.. ఈ విధంగా ప్రతి అంశంలోనూ కర్నూలు జిల్లాకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ప్రభుత్వం పని చేస్తోందన్నారు... పేదరికం నిర్మూలనకు సంబంధించిన పీ4 లో కూడా కర్నూలు జిల్లా ముందంజలో ఉండాలని మంత్రి తెలిపారు.. 2014 19 సమయంలో హంద్రీనీవా...











• వివరాలు 2లో

# జిల్లా ఎన్డీయే.. నాయకులు సమావేశం

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్తః**

కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి అధ్యక్షతన జిల్లా ఎన్డీయే నాయకులు సమావేశం నగరంలోని స్టేట్ గేస్ట్‌హౌస్ నందు నిర్వహించడం జరిగింది. సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి, నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్‌లు ముఖ్య అతిథులుగా హాజరకావడం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యేలు కెఇ శ్యాంకుమార్, బొగ్గుల దస్తగిరి, బివి. జయనాగేశ్వర్‌రెడ్డి, గౌరు చరితారెడ్డిలు నియోజకవర్గ ఇంచార్జీలు మీనాక్షినాయుడు, రాఘవేంద్రారెడ్డి, వీరభద్ర గౌడ్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డి విష్ణువర్ధన్‌రెడ్డి, పార్టీ ప్రదాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్, నాయకులు ఉమాపతి నాయుడు, అలూరు నియోజకవర్గ నాయకులు వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, వై నాగేశ్వర యాదవ్, నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి షేక్ వహిద్ వుశేన్, సత్రం రామకృష్ణుడు, డి జేమ్స్, అప్సర్ బాషలతో పాటు జనసేన నాయకులు చింతా సురేష్, హర్షద్, పవన్, బిజెపి నాయకులు బాపురం పరమహంస రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నాటి వార్త.. నేటి నిజం..!

- ముందే హెచ్చరించిన వార్త
- రోళ్ళపాడు అభయారణ్యంలో అగ్నిప్రమాదం
- ఫైర్ లైన్స్‌చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం
- అటవీ శాఖ నిర్లక్ష్యానికి భారీ మూల్యం..



**మిడుతూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

ముందే ఊహించినట్లు అనుకున్నదంతా అయింది, రోళ్ళపాడు అభయారణ్యంలో ఫైర్ లైన్ అంటే అగ్ని ప్రమాద నిరోధక చర్యలు చేపట్టక పోతే గడ్డి అగ్ని ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని వార్త ముందే హెచ్చరించిన అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల, అగ్ని ప్రమాదం నిరోధక చర్యలు చేపట్టకపోవడం వల్ల రోళ్ళపాడు అభయారణ్యంలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం జరిగి ఎంతో విలువైన గడ్డి అంతా బూడిదగా మారింది. మండలంలోని రోళ్ళపాడు అభయారణ్యంలో అంతే జలకనూరు బాట వద్ద గడ్డికి అగ్గిరాజుకుని ఆ ప్రాంతమంతా భారీ మంటలు వ్యాపించాయి. ఇటీవల వార్త దినపత్రికలో ఖినో ఫైర్ లైన్స్ ఖిఅనే శీర్షిక ప్రచురణమైంది.వేసవి ప్రారంభం కావడం వల్ల అభయారణ పరిధిలో గడ్డి పూర్తిస్థాయిలో ఎండిపోయి ఉంది. అగ్ని మంటలు ఎలా వ్యాపించాయో కానీ మంటలు గడ్డిని శరవేగంగా కాల్చి బూడిద చేసింది. ఆ ప్రాంతంలో ఉన్న పక్షులు చల్లాచెదురుగా పారిపోయాయి. అభయారణంలో మొదలైన మంటలు సమీపంలోని పొలాలకు కూడా వ్యాపించాయి. అయితే అదృష్టవశాత్తు పొలాల్లో పంటలు లేకపోవడం వల్ల రైతు నష్టపోకుండా బయటపడ్డాడు. వేసవిలో ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అటవీ శాఖలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అగ్ని ప్రమాద నిరోధక చర్యలు చేపడుతారు. డిసెంబర్ నుండి మార్చి నెలలోపు అగ్ని ప్రమాద నిరోధక చర్యలు చేపట్టాలి. కానీ ఈ ఏడాది రోళ్లపాడు అభయారణంలో అగ్నిప్రమాదం నిరోధక చర్యలు చేపట్టలేదు. రోల్లపాడు అభయారన్న పరిధిలో కొన్ని మీటర్ల వరకు గడ్డిని కాల్చివేసి వెంటనే నీటితో ఆర్పి వేస్తారు. ఈ చర్య వల్ల ఎప్పుడైనా అగ్నిప్రమాదం సంఘటనలు చోటు చేసుకుంటే కాలిన గడ్డివరకే మంటలు వ్యాపించి నిలిచిపోతే కానీ ముందుకు పోయే అవకాశం ఉండదు. ఇలాంటి చర్యలు ఈ ఏడాది చేపట్టలేదు. ముఖ్యంగా రోళ్లపాడు అభయారణ్యంలో విధులు నిర్వహిస్తున్న అధికారుల మధ్య సమన్వయ లోపం ఉందనేది సమాచారం. ఇందువల్ల జరగాల్సిన సమయంలో పనులు జరగడంలేదని తెలిసింది. అధికారుల మధ్య విభేదాలు లేకుంటే ఈ ఏడాది ఇటువంటి సమస్యలు జరిగేవి కావు అనేది తెలుస్తుంది. అభయారణంలో ఎంతో విలువైన గడ్డి అగ్ని ప్రమాదానికి గురై బూడిదగా మారింది. గతంలో ప్రస్తుతం అగ్ని ప్రమాదానికి గురైన ప్రాంతంలో ది గ్రేట్ ఇండియన్ బాస్టర్డ్ బట్టమేక పక్షి గుడ్డు పెట్టిన ప్రాంతం ఇది. ఎందుకంటే ఈ ప్రాంతంలో పక్షిని ఆకర్షించే ఎండు గడ్డి విపరీతంగా ఉండడం వల్ల ఇక్కడ గుడ్డు పెట్టింది. సందర్శకులను కూడా కనువిందు చేసింది. కానీ ఇదే ప్రాంతంలో గడ్డి అగ్ని ప్రమాద గురై బూడిద అయిపోయింది. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు రోల్లపాడు అభయారణ్యంలో ఫైర్ లైన్స్ వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది, లేదంటే మరో ప్రాంతంలో ఇదే ప్రమాదం జరిగిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు.


వార్త
నో.. ఫైర్ లైన్స్..!
- అధికారుల మధ్య విభేదాలు?
- దీర్ఘకాలిక సెలవులో అటవీ శాఖ అధికారి
- ప్రేమికులకు అడ్డాగా రోళ్లపాడు సెంచరీ
- అనుమతి లేకున్నా తిరుగుతున్న వాహనాలు..

## అప్పుల బాధతాళలేక.. రైతు ఆత్మహత్య

**హాలహర్వి, ఏప్రిల్08, ప్రభాతవార్త;**


మండలకేంద్రమైన హాలహర్విలో అప్పుల బాధ తాళలేక తలారి శ్రీనివాసులు(33) అనే యువ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తలారి శ్రీనివాసులు గత మూడు సంవత్స రాలుగా ఆరు ఎకరాల్లో మిరప పంట సాగుచేశాడు, ప్రతియేటా సాగుచేసిన పంటల్లో నష్టం రావడంతో దాదాపు రూ.5 లక్షలు అప్పుల కావడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మంగళారం తెల్లవారుజామున ఇంటి పక్కనే ఉన్న గుడిసెలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హాలహర్వి ఎస్ఐ చంద్ర చెప్పారు.



## కోరిక .. తీరిస్తే ... ఆన్‌లైన్‌లో పొలం ఎక్కిస్తాం..!

- వేదింపులకు గురి చేస్తున్న విఆర్వోలు
- విచారణ చేసి న్యాయం చేయిస్తానని తాహశీల్దార్ వివరణ

**తమకు లక్ష రూపాయలు లంచం ఇచ్చినా .. సరిపోదు కోరిక తీరిస్తే పొలాన్ని ఆన్‌లైన్‌లో ఎక్కిస్తామని ముగ్గురు విఆర్వోలు ఒక మహిళను వేదింపులకు గురి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులో రావడంతో సంచలనం రేపుతోంది. వివరాల్లోకి వెలితే ..**



**కోడుమూరు,ఏప్రిల్ 8, ప్రభాతవార్త ః**



కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామానికి చెందిన చాకలి పెద్ద సవారి భార్య చాకలి రాములమ్మ కూతురు చాకలి హైమావతికి కుటుంబం నుంచి రావాల్సిన వారసత్వ హక్కు ద్వారా తనకు లభించాల్సిన నాలుగు న్నర ఎకరాల భూమి కోసం 2011లో జిల్లా కోర్టులో అప్పీలు చేసుకున్న విషయం తెలిసిందే. దాదాపు 12 ఏళ్ల (2023) తరువాత చాకలి హైమావతి కోర్టులో నెగ్గింది. తక్షణమే పెద్ద సవారి కుటుంబం ఆధీనంలో ఉన్న తొమ్మిది ఎకరాలల్లో నాలుగున్నర ఎకరాల భూమి తక్షణమే చాకలి రాములమ్మకు ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ప్రకారం చాకలి హైమావతికి ఇవ్వాల్సిన భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించ మని గత రెండేళ్ల నుంచి కోడుమూరు తాహశీల్దార్ కార్యాలయం చుట్టూ చాకలి హైమావతి ప్రదక్షిణలు చేస్తోంది. ఈ అవకాశాన్ని ఆసరాగ చేసుకున్న మండలంలోని ముగ్గురు విఆర్వోలు చాకలి హైమావతి నుంచి లక్ష రూపాయలు తీసుకోవడమే గాక తమ కోరికలను తీర్చాలని వేదిస్తూ వస్తున్నారు. వారికి ఇదివరకే లక్ష రూపాయలు ఇచ్చినా ఆ మహిళకు చెందాల్సిన భూమికి సంబంధించిన పాస్‌బుక్‌ను ఇవ్వకుండా జాప్యం చేసినా సహిస్తూ వచ్చింది. అయినా విశ్రమించ కుండా తన సమస్యను పరిష్కరించేందుకు పాస్‌బుక్ కోసం పలుమారులు విఆర్వోల దగ్గరుకు వెళ్లిన ఆ మహిళను లొబర్చు కునేందుకు లైంగింక వేదింపులకు గురి చేస్తూ వచ్చారని ఆమె ఆరోపించారు. ఇంతటితో సహనం కోల్పోయిన ఆ మహిళ తనకు రావాల్సిన భూమిని ఇవ్వకుండా వేదిస్తున్న ముగ్గురు విఆర్వోలపైన ఫిర్యాదు చేయడానికి మంగళవారం స్థానిక తాహశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లింది. ఈ సమాచారం తెలుసుకున్న....

• వివరాలు 2లో

# 78 ఏళ్ళ వృద్ధుడికి హెర్నియాలోకి వెళ్లి పగిలిన ఎపెండిక్స్

**- అత్యంత అరుదుగా సంభవించే ఆరోగ్య సమస్య**
**- కర్నూలు కిమ్స్ లో వెంటనే గుర్తించి అత్యవసర శస్త్ర చికిత్స**

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** సాధారణంగా ఎపెండిక్స్ అనేది బొడ్డుకు సమాంతరంగా కుడివైపు ఉంటుంది. కానీ కర్నూలుకు చెందిన 78 ఏళ్ళ వృద్ధుడికి దాదాపు గజ్జల వరకు వచ్చింది. ఆప్రాంతంలో ఏర్పడిన ఒక హెర్నియాలోకి అది వెళ్లి పగిలిపోయింది. ఇది చాల అరుదుగా సంభవించే ఆరోగ్య సమస్య. దీన్ని వైద్య పరిబాషలో ఎమియాండ్స్ హెర్నియా అంటారు. దానికి తోడు అనేక నాగేళ్ళక్రితం గుండెలో వాల్వు కూడ మార్చారు. దాని వల్ల ఆయన రక్తం పల్చబరిచే మందులు వాడుతున్నారు. అలాంటి రోగికి శస్త్రచికిత్స చేయాలంటే చాల సవాల్తో కూడుకున్నంది అయినా కర్నూలులోని కిమ్స్ అసుపత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డా. ఎస్ జె జానకిరాం శస్త్ర చికిత్స చేసి ఆయనకు నయం చేశారు. వివరాలను డా.జానకిరామ్ వివరాలు తెలిపారు. ఆయన సీటిస్కాన్ చేసి చూడగా అప్పటికే ఎపెండిక్స్ పలిగిపోయి ఉండడం అదికూడ హెర్నియాలో ఉండడంతో చాల అరుదైన కేసుగా గుర్తించాం. ఇది 0.1 శాతం కేసుల్లో మాత్రమే కనిపిస్తుంది. అంతేకాకుండా ఆయన గుండె శస్త్రచికిత్స చేయించుకున్న రోగి కావడం మరో పెద్ద సమస్య. అలాంటి వారికి అపరేషన్ చేయాలంటే ముందుగా గుండె వైద్య నిపుణుల అభిప్రాయం తీసుకోవాలని రక్తం పల్చబరిచే మందులు అపాలి అంత సమయంలో వేచి ఉంటే అప్పటికే ఎపెండిక్స్ పగిలిపోయింది. కాబట్టి ప్రాణపాయం సంభవించే ప్రమాదం ఉంది. దాంతో వెంటనే గుండె వైద్యనిపుణుడిని సంప్రదించి ఒక్కరోజు మాత్రం ఆ మందులు అపి తక్షణమే శస్త్రచికిత్స చేయలని నిర్ణయించాం దాంతో ముందుగా లాపరోస్కోపిక్ పద్ధతిలో ఎపెండిక్స్ తొలగించాం. లోపల చూసినప్పుడు ఎపెండిక్స్ బాగ వాచిపోయి దాన్ని నుంచి విపరీతంగా చీము కారింది. అది అంతా లోపల ఉండిపోయింది. దానంతటిని తొలగించి శుభ్రం చేశాం. ఆ తరువాత ఒపెన్ పద్దతిలో హెర్నియాకు కూడ శస్త్రచికిత్స చేశాం. అలాంటి కేసు రావడం దానికితోడు గుండె శస్త్రచికిత్స జరిగిన 78 ఏళ్ళ వృద్దుడు కావడంతో శస్త్ర చికిత్స ఒక సవాల్గా నిలిచింది. అయినా దాన్ని విజయవంతంగా పూర్తి చేయగలిగామని డాక్టర్ ఎస్ జె జానకిరాం వివరించారు.

## పౌష్టిక ఆహార పక్షోత్సవం ప్రారంభించిన అదనపు సిడిపిఓ

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** 7వ పౌష్టిక ఆహార పక్షోత్సవ కార్యక్రమాన్ని నందికోట్కూరు ప్రాజెక్టు అదనపు సీడిపిఓ మంగవలి పాముల పాడు మండల కేంద్రంలో ప్రారంభించారు. పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి అంగన్వాడీ టీచర్లకు పోషణ పక్వాడా కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏప్రిల్ 8 నుండి 22 తేది వరకు నిర్వహిస్తారని ప్రతిరోజు చేయాల్సిన కార్యక్రమంపై ఆమె సూచనలు చేశారు. 1000 రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించండం, లబ్ధిదారులు పోషణ ట్రాక్టర్లో వారంతకు వారే నమోదు చేసుకునే విధం పట్ల ప్రచారం చేయడం కమ్యూనిటి అధారిత నిర్వహణ కార్యక్రమం, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకునేలా చేయడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈకార్య క్రమంలో సూపర్ వైజర్లు వెంకటేశ్వరమ్మ, లలితా ప్రభావతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**వెలుగోడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణం మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్ ఆద్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్లో మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈచలివేంద్రాన్ని ఎంపీడిఓ మధుసూధన్రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీడిఓ మధుసూధన్రెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రతకు మంచినీటి కొరకు ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈచలివేంద్రాన్నిఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డి మురారి ప్రజలు పాల్గొన్నారు.

## మైపర్లో ఘనంగా యాన్యువల్ కమాండేషన్ డే

**కర్నూలు విద్య, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం యాన్యువల్ కమ్యూనికేషన్ డే నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు 2024-25 అకాడమిక్ సంవత్సరంలో విద్యార్థులు కనబరిచిన ప్రతిపక్షాలు ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు వారియొక్క పెర్ఫార్మెన్స్ సాధించినది తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా.కె మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ కాసర్ల సురేష్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** శాంతి భద్రతల విషయంలో రాజీపడేది లేదని శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ పట్టణ సిఐ యుగంధర్ హెచ్చరించారు. మంగళవారం ఆళ్లగడ్డ పరిధిలోని చింతకుంట గ్రామంలో ఫ్యాక్షన్ వల్ల జరిగే నష్టాల గురించి సైబర్ క్రైం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ ఫ్యాక్షన్తో కుటుంబాలు విచ్చిన్నం అవుతాయని అలాగే మనిషి ప్రశాంతత కోల్పోతారన్నారు. చేడు అలవాట్లకు బానిసలు కాకుండా శాంతిభద్రత నియమ నిబంధనలు పాటించి చట్టాలను గౌరవించేవిధంగా జీవించాలన్నారు. మంచి అలవాట్లతో మీ కుటుంబాలతో ఆనందంగా జీవించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్ఐ నగినా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లె బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం



**బనగానపల్లె, ఏప్రిల్8, ప్రభాతవార్త:** బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు 2025-2026 సంవత్సరానికిగాను జరగవలసిన ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ పూర్తయిన తరువాత మంగళవారం నూతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బనగానపల్లె జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది ఎం.బాబావలి తెలిపారు. ప్రస్తుతం బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్న సీనియర్ న్యాయవాది కె.ఖాజా హుస్సేన్ సాహెబ్ను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జనరల్ సెక్రటరీగా సీనియర్ న్యాయవాది సి.శ్రీనివాసమూర్తిని, వైస్ ప్రెసిడెంట్ను ఎస్.జాకీర్ హుస్సేన్ను, జాయింట్ సెక్రటరీగా ఎస్.ఎం.డి.అల్లావుద్దీన్ను, కోశాధికారిగా కె.విజయ్భాస్కర్ను, లైబ్రేరి సెక్రటరీగా జి.ముజీహిర్ హుస్సేన్ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కె.ఖాజా హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సీనియర్ న్యాయవాదులకు మరియు జూనియర్ న్యాయవాదులకు, మహిళా న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ప్రస్తుత కోర్టు భవనాన్ని నూతన కోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఏడీఎం మరియు పీడీఎం కోర్టు మరియు సబ్కోర్టు ఏర్పాటు చేయుటకు హైకోర్టు వారి దృష్టికి తీసుకునివెళ్లి త్వరగా ఏర్పాటు చేయుటకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ తహశీల్దారు కార్యాలయంలో కానరాని సమాచారహక్కు బోర్డు

**నంద్యాల టెక్కె, 08 ఏప్రిల్, ప్రభాతవార్త:**

ప్రభుత్వం సామాన్యునికి అందించిన ఆయుధం సమాచార హక్కు చట్టం. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు బోర్డును ఏర్పాటు చేసి అందులో సంబంధిత అధికారుల పేరు. హోదా, ఫోన్ నంబరు పొందుపర్చాల్సి ఉంది. అలాంటింది కీలక కార్యాలయమైన నంద్యాల అర్బన్ తహశీల్దారు కార్యాలయంలో ఎక్కడా సమాచార హక్కు బోర్డును ఏర్పాటు చేయలేదు. గతంలో కార్యాలయం ఎదుట బోర్డును ఉంచి అందులో అధికారుల పేర్లు, హోదా, ఫోన్నంబర్లు వేశారు. కార్యాలయం మరమ్మత్తుల పేరుతో బోర్డును అక్కడి నుండి తొలగించారు. అప్పటి నుండి నేటి వరకు సమాచార హక్కు బోర్డును కార్యాలయంలో ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ప్రతిరోజు అధికారులు, సిబ్బంది విధులకు కార్యాలయానికి వెలుతున్నారే గాని కనీసం సమాచార హక్కు చట్టం బోర్డు లేకపోవడం గురించి ఆలోచించకపోవడం అతిశయోక్తి కాదేమో...

**నిర్లక్ష్యం....:** అధికారులు, సిబ్బంది ఏమేర నిర్లక్ష్యం వహిస్తున్నారో నంద్యాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు నోటీసు బోర్డును చూస్తే అర్థమవుతుంది. సమాచార హక్కు నోటీసు బోర్డులో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారుల పేర్లు, ఫోన్ నంబరు ఉంచాల్సి ఉండగా పలు ఆరోపణలతో సస్పెండ్ అయిన అధికారి పేరును బోర్డుపై అలాగే ఉంచడం చూస్తే ఆశ్చర్య పోవాల్సి వస్తుంది. అధికారి విధుల్లో లేనప్పుడు పేరు తొలగించడమో లేదా పేరుపై రంగు వేయడమో చేయాల్సి ఉండగా తమకేమి పట్టనట్లుగా సిబ్బంది వ్యవహరించాడాన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది.

## పురమిత్ర ద్వారా నగరపాలక సేవలు పొందండి

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం నగరాల్లో పట్టణాల్లో స్థానిక సంస్థల సేవలను పౌరులకు సులువగా సేవలు అందించేందుకు వీలుగా రూపొందించిన పురమిత్ర యాప్ను నగర ప్రజల డౌన్లోడ్ చేసుకొని నగరపాలక సంస్థ సేవలు సులువుగా పొందాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ మంగళారం ఒక ప్రకటనలో కోరారు. పారిశుద్యం తాగునీటి సరఫరా వీధి దీపాలు పార్కుల్లో పరికరాలు రహదారుల మరమ్మత్తులపై ఫిర్యాదులు చేయవచ్చనాన్నరు. అస్తిపన్ను తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుంలను సైతం చెల్లించవచ్చని ప్లేస్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి పురమిత్ర యాప్ను ప్రజలు డౌన్లోడు చేసుకోవాలని సూచించారు.

## మన దేశ సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శం

**బనగానపల్లె, ఏప్రిల్8, ప్రభాతవార్త:** మండలంలోని పలుకూరు గ్రామంలో స్థానిక బీరప్పస్వామి దేవాలయంల జెకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జె.ఎస్.ఎస్.బ్రహ్మానందాచారి బీరప్పస్వామి డోలు, వాయిద్య గురువు బరువన్నగారి పెద్దసుబ్బరాయుడు సన్మానం మరియు భక్తిభావన పై సదస్సు ఏర్పాటు మంగళవారం చేయడం జరిగింది. ముందుగా బ్రహ్మానందాచారి డోలు వాయిద్య గురువు సుబ్బరాయుడిని ఘనంగా సన్మానించారు. అనంతరం బ్రహ్మానందాచారి మాట్లాడుతూ మన సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శమని పలుకూరు కురువ కులస్థులంతా ఏకమై బీరప్పస్వామికి ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషమని బీరప్పస్వామి డోలుకు ఒక విశిష్ఠత ఉందని ఆయన అన్నారు. దేవాది దేవుడైన ఈశ్వరుడికి ఈ వాయిద్యం ఎంతో ఇష్టమని మన శ్రీశైల క్షేత్రంలో కూడా సాంప్రదాయబద్ధంగా ఈ వాయిద్యం వాడడం చాలా సంతోషమని తెలిపారు. మన పద్దతులను ప్రపంచ దేశాల ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఈ పద్దతులను ఇలాగే కొనసాగించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కురువ కులస్తులను ఆదుకోవాలని బీరప్పస్వామి దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. పెద్దసుబ్బరాయుడు మాట్లాడుతూ ఈ వాయిద్యం మాకు ఎంతో ఇష్టమన్నారు. ఈ కార్య క్రమంలో బరువన్నగారి పెద్ద సుబ్బరాయుడు, జోగి వెంకటేశ్వర్లు, కురువ నాగరాజు, శ్రీకాంత్ మరియు పలుకూరు కురువ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



**కౌతాళం, ఏప్రిల్08, ప్రభాతవార్త;** మండలంలోని బదినేహాల్ గ్రామంలో వాలీబాల్ ప్లేయర్స్కు పోటీలో గెలిచిన కాత్రికి టీం విన్నర్లకు రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి బి.లక్ష్మన్న బహుమతులను అందజేశారు. ఇందులో విన్నర్లకు రూ.15 వేలు, రన్నర్లకు రూ.10 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నరసింహులు, నాయకులు పాల్గొన్నారు.

## యువకులే.. టార్గెట్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇస్తున్నారు. లక్ష రూపాయలు ఆస్ట్రేలియా వైపు బెట్టింగ్ కాసి ఆస్ట్రేలియా గెలిస్తే 40వేలు మాత్రమే వస్తాయి. ఒడిపోతే మాత్రం లక్ష పోతుంది. ఇలా ఆయా జట్ల బలబలాల ఆధారంగా బుక్కీలు చెలరేగిపోతున్నారు.

వ్యవహారమంతా ఆన్లైన్లోనే:బెట్టింగ్ దందా అంతా ఆన్లైన్లోనే సాగుతుంది. ఈ వ్యవహారం ప్రధానంగా ఆలూరులో టీ స్టాలు వద్ద, కళాశాల మైదానాల్లో, అమాయక యువతను ఆసరాగ తీసుకుని మ్యాచ్ సమయానికి ఫలానా జట్టుకు ఇంతరేటు అని రెచ్చగొడుతూ వారి లాభాల కోసం రేటింగ్ ఇస్తూ యువకులను ఆకర్షిస్తూ బలిచేస్తున్నారు. దీంతో చేతులో చిల్లిగవ్వలేకపోయినా అప్పుగానో, వస్తువుల తాకట్టుపెట్టి డబ్బును బెట్టింగ్లో పెడుతున్నారు. ఈ వ్యవహారమంతా ఆన్లైన్లో నడుస్తుందా లేక ప్రైవేట్ ట్రాన్స్ పోర్టులో డబ్బులు చేతులుమారుతున్నాయా అనేది అధికారులు దృష్టి సారించాలి. ఇదే విషయంపై ఆలూరు సిఐ రవిశంకర్రెడ్డి, ఆలూరు ఎస్ఐ మహామ్మద్బాషలను ప్రభాతవార్త వివరణ కోరగా అలాంటి వ్యక్తులు, యువకులు బెట్టింగ్కు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సిఐ మాట్లాడుతూ ప్రతి స్కూలు, కళాశాలలో మొబైల్ యాప్లతో పాటు అపరిచితుల నుంచి వచ్చే కాల్స్తో మోసపోవద్దన్నారు. అలాంటి వారు కాల్ చేస్తే తన దృష్టికి తేవాలన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రతిస్కూల్, కళాశాలలో విద్యార్థులకు సైబర్నేరాల గురించి జిల్లా ఎస్పి ఆదేశాలమేరకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువకులు చెడువ్యసనాలకు బానిస కాకుండ తల్లిదండ్రుల నమ్మకంతో పాఠశాలలకు పంపిస్తునారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండ బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరారు.

## కోరిక .. తీరిస్తే ...ఆన్లైన్లో పొలం ఎక్కిస్తాం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** స్థానిక ప్రింట్,ఎలక్ట్రానిక్ మిడియా బృందం తాహశీల్దార్ కార్యాలయం దగ్గరకు చేరుకొని అక్కడ జరిగిన సంఘటన వివరాలను చిత్రీకరించారు. తనకు కోర్టు నుంచి దక్కన భూమి కోసం తాహశీల్దార్కు కూడా పది వేల రూపాయలను ఇచ్చినా మూటేషన్కు అనుమతివ్వలేదని బహిరంగంగా ఆరోపణలు చేయడం కొసమేరపు. మహిళలంటే గౌరవ మర్యాదలను కాపాడలేని అధికారులకు తన చావుతోనైనా కనువిప్పుకావాలనే గద్గద స్వరంతో అరుస్తూ ఇది వరకు తనతో తెచ్చుకున్న ఫినాయిల్ బాటిల్ తెరచి తాగి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేయడంతో అక్కడున్న వారు తక్షణమే ఆ ప్రయత్నాన్ని భగ్నం చేశారు. ఆ తరువాత కోడుమూరు తాహశీల్దార్ వెంకటేష్ నాయక్ స్పందించి చాకలి హైమావతికి కోర్టు తీర్ప ప్రకారం లభించిన భూమిపై విచారణ చేసి న్యాయం చేయిస్తామని హమివ్వడంతో ఆ మహిళ శాంతించింది. కోర్టు తీర్పు ద్వారా లభించిన భూమిని ఇవ్వకుండా ఇబ్బందులు,వేదింపులకు గురి చేసిన అవినీతి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జిల్లా అభివృద్ధికి కృషి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ పనులు బాగా జరిగాయని తెలిపారన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్ట్ మీద ఒక రూపాయి కూడ ఖర్చు పెట్టలేదన్నారు. కనీసం తట్ట మట్టి కూడా తీసినటువంటి పరిస్థితి చూడలేదని అక్కడ గ్రామాల్లో ఉన్నటువంటి రాయలసీమ ప్రజలు చెబుతున్నారన్నారు. కర్నూలు జిల్లాకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ జీవనాడి అని, ఒక వరం అని మంత్రి తెలిపారు. ఏ ప్రాజెక్టుకి కేటాయించని విధంగా హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ కు 3 వేల 240 కోట్ల రూపాయల బడ్జెట్ ను నారా చంద్రబాబు నాయుడు గారు కేటాయించార న్నారు. జిల్లాను పారిశ్రామికంగా, ఇరిగేషన్ పరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అన్నారు. ఇరిగేషన్ మంత్రి కర్నూలు జిల్లాకు ఇంచార్జి మంత్రిగా ఉండటం సంతోషించే విషయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఇరిగేషన్ మంత్రిగా నిమ్మల రామానాయుడు, ఇండస్ట్రీస్కి సంబంధించి తాను ఇద్దరం జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన మరో రెండు ప్రాజెక్టులపై చర్చించడం జరుగుతోందని మంత్రి తెలిపారు.. అటు పారిశ్రామికంగా, ఇటు నేటి పారుదల ప్రాజెక్టుల పరంగా జిల్లాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తద్వారా జిల్లాలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగి, వలసల నివారణకు వీలవుతుందని మంత్రి తెలిపారు. డిఆర్సి సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ఇరిగేషన్ పరంగా కర్నూలు జిల్లాకు కొన్ని ప్రాజెక్టుల అవసరం ఉందన్నారు... వేదవతి ప్రాజెక్ట్ మొత్తం 1900 కోట్ల రూపాయలతో చేపట్టాల్సి ఉండగా అందులో ఇప్పటికీ 110 కోట్ల రూపాయలతో పనులు జరిగాయన్నారు..ఆ ప్రాజెక్టు పనులు పూర్తి చేసినట్లయితే 80,000 ఎకరాలకు ఇరిగేషన్ నీటిని ఇవ్వగలుగు తామన్నారు.. ఉమ్మడి జిల్లాలో 68 ఎం ఐ ట్యాంక్ లు ఉన్నాయని, అందులో కర్నూలు జిల్లాలో 35 ట్యాంకులు ఉంటే 33 ట్యాంకులను మార్చి 15వ తేదీ నాటికి అన్ని చెరువులను నీటితో నింపడం జరిగిందన్నారు... పందికోన రిజర్వాయర్ కి 250 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లయితే 40 వేల ఎకరాలకు నీరు ఇవ్వచ్చునన్నారు....రాజోలి.బండ ప్రాజెక్ట్ గురించి కూడా కలెక్టర్ ప్రస్తావించారు.. 2 నెలలలో హంద్రీ లో ఉన్నటువంటి జంగిల్ కూడా క్లియరెన్స్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు..

## నేమకల్ గ్రామంలో ఎద్దుల రాతిదూలం పోటీలు

**చిప్పగిరి , ఏప్రిల్, 08, ప్రభాతవార్త :** చిప్పగిరి మండలం నేమకల్లో మంగళవారం శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్రస్థాయి దేశపు ఎద్దుల రాతిదూలం పోటీలు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగాయి. గ్రామ సర్పంచ్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు మొత్తం 11 జతలు ఎద్దులు వచ్చాయని అందులో మొదటి బహుమతి గోవిందవాడ నరసింహులు 30 వేలు, ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి ఇచ్చారని, రెండవ బహుమతి జొన్నగిరి మస్తాన్ 20 వేలు, మిలటరీ సురేంద్ర ఇచ్చారని, మూడవ బహుమతి నెలగొండ రాము 15 వేలు, సర్పంచ్ ప్రేమ్ కుమార్ ఇచ్చారని, నాల్గవ బహుమతి మొలగవల్లి గురునాథ్ 10 వేలు, నగర డోన నాగేంద్ర ఇచ్చారని, ఐదవ బహుమతి కురువ లింగప్ప 8 వేలు, ఆరవ బహుమతి తిమ్మారెడ్డి 5 వేలు, ఏడవ బహుమతి మోహన్ రెడ్డి సన్స్ 5 వేలు, 8వ బహుమతి తోప్పి గురు దాస్ 2 వేలు ఇచ్చారని, మరియు అన్నదాతలు గుళ్ళెం పెద్ద లక్ష్మన్న, ఎడవలి మోహన్, పాండు, రాంపూరి ఇచ్చారని, మైక్ సెట్ దాత బోయ రామాంజిని, ఇచ్చారని,సప్లయర్ దాత బెల్దోన రంగస్వామి, బోయ నాగరాజు, బోయ నెట్టి, బోయసుధ ,ఇచ్చారని, ఈ కార్యక్రమ ఆర్గనైజర్స్ వీరభద్ర గాదిలింగ గ్రామ ప్రజలు పెద్దలు ఉన్నారని సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు.

## జగజ్యోతి బసవేశ్వర విగ్రహానికి ఎమ్మెల్యే రూ.25 వేలు విరాళం

**కౌతాళం, ఏప్రిల్08, ప్రభాతవార్త;** మండలంలోని వల్లూరు గ్రామంలో నూతన శ్రీ జగజ్యోతి బసవేశ్వర విగ్రహానికి మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రూ.25 వేలు విరాళంగా అందజేశారని వైఎస్సార్సీపీ నాయకులు మర్రిగౌడ్, ఈశప్పగౌడ్ తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టకు వారి వంతుగా విరాళం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. సదా శ్రీ జగజ్యోతి బసవేశ్వర ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నామన్నారు. అనంతరం వారికి శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. అలాగే శ్రీ జగజ్యోతి బసవేశ్వర చిత్రపటాన్ని జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి భీమా కుటుంబానికి, వైసీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద్ ఆచారిక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లూరు గ్రామపెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యతగల ఆహారాన్ని అందించాలి

**-రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మన్ విజయప్రతాపరెడ్డి**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యతగల ఆహారపదార్థాలు అందించాలని రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మన్ విజయప్రతాపరెడ్డి హాస్టల్వార్డెన్లకు సూచించారు. ఆయన మంగళవారం ఆలూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. మెలగపల్లె గ్రామంలో రేషన్సరఫరా చేసే వాహనాన్ని తనిఖీ చేశారు. సక్రమంగా నిత్యావసరాలు సరఫరా చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలూరు కెజిబివిస్కూల్, గిరిజన ఆశ్రమ పాఠశాలలను, ఇంటిగ్రేడ్ హాస్టల్ను ఆయన పరిశీలించారు. హాస్టల్లో విద్యార్థులకు అందించే మెనూను పరిశీలించారు. అనంతరం ఆయన రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమపాఠశాలలో సక్రమంగా భోజనం సరఫరా చేయడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదుచేశారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్టళ్లు, రేషన్ దుకాణాలు, అంగన్వాడీ కేంద్రాల్లో సక్రమంగా భోజనం సరుకులు సరఫరా చేయాలన్నారు. నాణ్యమైన కూరగాయలు, గుడ్లు, సరుకులు సరఫరా చేయకపోతే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి వరకు ఆయన తనిఖీలు నిర్వహించారు. దీంతో అధికారులకు ముచ్చెమటలు పట్టాయి. ఆయన వెంట సిఐ రవిశంకర్రెడ్డి, తహశీల్దారు గోవింద్సింగ్, డిటి దీప, ఆర్ఐ బసవన్నగౌడ్, ఎస్డబ్ల్యుఓ బాబు, ప్రిన్సిపాల్లు సుహాసిని, జమ్మన్న, వార్డెన్ మహమ్మద్, అల్లి, శాహనూర్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవాలపై సమావేశం

**చాగలమర్రి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన చాగలమర్రిలోని ఎంపిడిఓ కార్యాలయ సభాభవనంలో మంగళవారం పౌష్టికాహార పక్షోత్సవంపై ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అంగన్వాడీ టీచర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 8నుంచి 22వరకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు మహిళాభివృద్ది శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడీ పరిధిలోని లబ్దిదారులకు పౌష్ఠికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. మొదటి 1000రోజుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. లబ్దిదారులు స్వయంగా తామే నమోదు చేసుకునే విధానం ప్రచారం చేయాలన్నారు. సిఎంఎఎమ్ కార్యక్రమం ద్వారా పిల్లలో పౌష్ఠికాహార లోపాన్ని గుర్తించి నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకొనుటకు లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వయసుకు తగ్గ బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారు సాధారణ స్థితికి వచ్చేవరకు ప్రత్యేక శ్రద్ద కలిగి ఉండాలన్నారు. ఇంటి పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండుటకు ఆరోగ్యకార్యకర్తలతో సలహాలు, సూచనలు ఇప్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు, చాగలమర్రి మండలకేంద్రంలోని వివిధ వార్డుల్లో ఉన్న అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సర్వే వేగవంతంగా పూర్తిచేయాలి

**చాగలమర్రి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఎన్సిఇడిసిడి సర్వే ఈనెలాఖరుకు పూర్తిచేయాలని జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి జగదీష్చంద్రారెడ్డి తెలియజేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ కొరకు అనుమానిత కేసులు నంద్యాల 222 ఒపికి తప్పకుండ పంపించాలనాన్నరు. వ్యాధినిరోధక టీకాలను వందశాతం పూర్తిచేయాలన్నారు. గత నవంబరు 24 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి చివరికల్లా టిబికేసులు నమోదు అయిన వారి కుటుంబ సంబధీకులకు తప్పనిసరిగా మ్యాంటెక్ పరీక్షలు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఇమ్రాన్, అంజలి, సిహెచ్ఓ రమణమ్మ, సూపర్వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్హెచ్పి, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- బీజేపీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి**



**బనగానపల్లె, ఏప్రిల్8, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి సూచించారు. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయం నందు బీజేపీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆరు మండలాల అధ్యక్షులతో సమావేశమై ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో బీజేపీ పార్టీకి సంబంధించి అన్ని స్థాయిలో పార్టీ పదవులను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు బనగానపల్లె పట్టణ అధ్యక్షులుగా ఉప్పరి నారాయణను, అలాగే మండల కో కన్వీనర్గా వినోద్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం పలు రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటన్నింటిని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. వచ్చే పంచాయతీ ఎన్నికలకు సిద్దంగా ఉండాలని ఆయన పార్టీ నాయకులకు సూచించారు. ఈనెల 9,10,11,12 తేదిల్లో దళిత వాడల్లో దళితులతో మమేకమై ఆయా కాలనీలను శుభ్రపరచుట గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగన్న, శివరామిరెడ్డి, మండల అధ్యక్షులు యాదగిరి, హరికృష్ణ గౌడ్, శరత్, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, శివరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో 38వ వార్డున్ కార్పొరేటర్ గిప్సన్ మృతి

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యకారణంగా కన్నుమూసిన 38వ వార్డు కార్పొరేటర్ రాచపూడి రవికుమార్ అలియాస్ గిప్సన్ భౌతిక కాయాన్ని స్టాంటన్పురంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కమిషనర్తో పాటు మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్ రామకృష్ణ, ఆర్ఐ జిఎం శ్రీకాంత్లు నివాళ్లు అర్పించారు.

## జీవరాశులకు రక్షణ కల్పించండి

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలో ఉన్నటువంటి ఉయ్యాలవాడ, గుల్లదుర్తి మధ్య గ్రామాల్లో ఉన్న ఏటిలో గత రెండు రోజుల క్రితం నీరు అధికంగా ప్రవహించడంతో మేత మేయడానికి వచ్చిన గుర్తుతెలియని ఒక బర్రె ప్రమాదవశాత్తు చనిపోయింది. మంగళవారం రూపనగుడి ఏటి వద్దకు కొట్టుకువచ్చింది. చెత్తా చేదారం చేరి కుళ్లిపోయి దుర్వాసన వస్తుంది. దీని వల్ల కింద ఉన్న గ్రామాలకు వెళ్లే నీరు రైతుల పొలాలకు, మూగజీవాలు అవి తాగి అనారోగ్యపాలవుతున్నాయి. అధికారులు గుర్తించి వాటిని తొలగించే ప్రయత్నం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఆస్తిపన్నుపై 5 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోండి

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** భవన, ఖాళీస్థలాల యజమానులు సత్వరమే ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం పన్ను రాయితీ పొందగలరని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు పన్నుదారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన నగర పాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాన్ని పరిశీలించారు. పన్ను చెల్లింపుదారులతో మాట్లాడి సదుపాయాల కల్పనపై అరాతీశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 4న రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.267 జారీచేసిందని దాని ప్రకారం 2025-26 ఆర్థికసంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 30 లోపు నగరంలోని భవనాలు, ఖాళీస్థలం పన్నులను చెల్లించిన వారికి 5 శాతం రాయితీ వర్తిస్తుందని వెల్లడించారు. సకల సౌకర్యాలు కల్పిస్తున్న నగరపాలక సంస్థకు ప్రజలు స్వచ్ఛదంగా సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ జునైద్లు పాల్గొన్నారు.

## ఫుడ్ కమీషనర్ అకస్మిక తనిఖీలు

**పత్తికొండ,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** రాష్ట్ర ఫుడ్ కమీషనర్ విజయ్ ప్రతాప్రెడ్డి ఆఆకస్మిక తనిఖీలలో భాగంగా పత్తికొండ రాజీవ్నగర్ పాఠశాలను సంధర్శించి రికార్డులను, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రతపై వారికి సూచనలు చేశారు. పాఠశాల పనితీరుపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, బాలికల గురుకుల పాఠశాల, కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, ఎంఈఓలు రమేష్, తిమ్మారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్షిప్ కప్ విజేత గురురాజ పాఠశాల సిబ్బంది జట్టు

**- బెస్ట్ బ్యాట్స్ మెన్గా షేక్షావలిరెడ్డి, బెస్ట్ బౌలర్గా చంద్రమౌళి**

**నంద్యాల, 08 ఏప్రిల్, ప్రభాతవార్త:** నంద్యాల లయన్స్క్లబ్ సభ్యులు, శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సిబ్బంది జట్టుకు మధ్య జరిగిన క్రికెట్ పోటీలలో గురురాజ ఇంగ్లీష మీడియం పాఠశాల జట్టు విజేతగా నిలిచి ఫ్రెండ్షిప్ ట్రోఫీ కైవసం చేసుకుంది. జట్టుకు 10ఓవర్ల చొప్పున జరిగిన మూడు మ్యాచ్లలో గురురాజ జట్టు విజేతగా నిలిచింది. టోర్నమెంట్ ముగిసిన అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేత గురురాజ జట్టు సారధి షేక్షావలిరెడ్డికి ఫ్రెండ్లీకప్ ట్రోఫీని, రన్నర్స్గా నిలిచిన లయన్స్క్లబ్ జట్టు సారధి మనోహర్రెడ్డికి రన్నర్స్ కప్ను అందజేశారు. బెస్ట్ బ్యాట్స్ మెన్గా షేక్షావలిరెడ్డికి, బెస్ట్ బౌలర్గా చంద్రమౌళీశ్వరరెడ్డికి జ్ఞాపికలు అందజేశారు.

## సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసిలు గైర్హాజరు


**-వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం**

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పాములపాడు ఎంపీడిఓ కార్యాలయం నందు మంగళవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసిలు హాజరుకాకుండా ఎంపీడిఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఎంపిటిసిలు మాట్లాడుతూ మండల నిధులు ఎంపిటిసిలకు కూడ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాల్లో తమకు తెలియకుండా ఇతర వ్యక్తులకు వర్కులు ఇస్తున్నారని ఇకమీదట మా ద్వారానే వర్కులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నిధులు ఎంపిటిలకు ఇవ్వని పక్షంలో సర్వసభ్య సమావేశాలకు హాజరుకామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు పి వెంకటేశ్వర్లు, దర్గాబాయి, సరస్వతమ్మ, నాగలక్ష్మమ్మ, అరుణ, రమాదేవి, బషీర్ అహమ్మద్, కో-అప్షన్ మెంబరు ముర్తుజా వలిలు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా-ఎంపీడిఓ: మంగళవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసి సభ్యులు హాజరుకాకపోడంతో కోరం లేక సమావేశం నేటికి వాయిదా వేసినట్లు ఎంపీడిఓ చంద్రశేఖర్ తెలిపారు. ఎంపిటిసి సభ్యులు, మండలస్థాయి అధికారులు బుధవారం 11 గంటలకు సకాలంలో సమావేశానికి హాజరు కావాలన్నారు.

# పి.కోటకొండ గ్రామానికి సాగునీరు అందించాలి

**- రాష్ట్ర జలవనరులశాఖ మంత్రిని కలిసి విన్నవించిన టీడీపీ నేతలు**



**దేవనకొండ, ఏప్రిల్08, ప్రభాతవార్త;** మండలంలోని పి.కోటకొండ గ్రామానికి సాగునీరు అందించాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మనన్కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప, టీడీపీ పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్లపల్లె రంగడులు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ఈ మేరకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ చిన్నోని చెరువుకి నీరు వదలాలని, అలాగే గుండ్లకొండ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేసి దాని ద్వారా గుడిమిరాళ్ల, బంటుపల్లె, బేతపల్లె, పి.కోటకొండ గ్రామాలకు సాగునీరు అందించాలని కోరారు. ఫ్యాక్షన్ ముద్ర పడిన పి.కోటకొండ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, సాగునీరు లేకపోవడంతో వల్ల పచ్చని పంట పొలాలు బీడు భూములుగా మారిపోతున్నాయన్నారు. వర్షం ద్వారా వేసిన పంటలు సరిగా పండక బతుకుదెరువుకు గ్రామం వదిలి వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు గ్రామంలో ఉన్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మా గ్రామానికి హైస్కూల్ కట్టించి మాకు ఎంతో మేలు చేశారన్నారు. చుట్టుపక్కల అన్ని గ్రామాలకు సాగునీరు ఉన్నప్పటికీ మా గ్రామానికి సాగునీరు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. మా గ్రామ మారాలన్నా, మా గ్రామంలో యువత మారాలన్నా సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటకొండ గ్రామానికి చెందిన రైతులు మార్కండేయులు, డీలర్ బజారి, ముగి వెంకటేష్, పాడే రామంజి, మల్లేపల్లి జయన్న, పొక్కల వెంకటేష్, తోక చెన్నకేశవులు, పెద్ద లక్ష్మన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ మరియు జెండా ను చింపిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హొళగుంద ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ జెండాను చింపిన వారిపై కఠినంగా శిక్షించాలని హెచ్పిఏ నాయకులు డిమాండ్ చేశారు ఈ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు సమావేశంలో ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ కార్యదర్శి సలాం మాట్లాడుతూ హొళగుంద మండల పరిధిలోని లింగంపల్లి కొద్ది రోజుల కిందట దళితులైనటువంటి వారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కోసం లింగంపల్లి గ్రామంలో భూమి పూజ చేశారని గ్రామస్తులు తెలిపారు గ్రామకంఠం బంజర దొడ్డి గవర్నమెంట్ స్థలంలో అంబేద్కర్ ఫ్లెక్సీని మరియు జండను ఆవిష్కరించడమైనది కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దాన్ని చూసి జీర్ణించలేక మొన్న అనగా 06/04/25 రోజున రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్స్ ను మరియు జండా కట్ట ను తొలగించడం జరిగింది అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘోరంగా అవమానపరిచే విదంగా చింపడం జరిగింది అన్నారు దీనిపై విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ కోరుచున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ కార్యదర్శి హఫీజ్. అల్లబకాష్. తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గంలోని నీటి సమస్యలపై మంత్రిని కలిసిన వీరభద్రగౌడ్

**ఆలూరు,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గంలో సాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ జిల్లాకు వచ్చిన రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామనాయుడును కలిసి చర్చించారు. ఆలూరు నియోజకవర్గంలో



నగరడోన రిజర్వాయర్ వేదవతి ప్రాజెక్టు నిర్మాణంతోనే నియోజకవర్గంలోని ప్రజల (రైతులు) ఇబ్బందులు దూరమవుతాయని ప్రభుత్వం వెంటనే పరిష్కారించే దిశగా ఆలోచన చేయాలని మంత్రికి వివరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వీరభద్రగౌడ్ మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ జడ్పీటీసిలు, సర్పంచులు, ఎంపిటీసిలు, బివిజి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపులో పక్క గ్రామాలపై వివక్షత చూపుతున్న అధికారులు

**- అధికారుల తీరును నిలదీసిన ప్రజలు**

**కౌతాళం, ఏప్రిల్08, ప్రభాతవార్త;** మండలంలోని కామవరం గ్రామ సచివాలయంలో ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నారు. బంటకుంట గ్రామానికి చెందిన కొందరు చిన్నారులు ఆధార్ అప్‌డేట్, ఫోటో బయోమెట్రిక్, ఐరీస్ అప్‌డేట్ కోసం సోమవారం వెళ్లారు. ఉదయం 7 గంటల నుంచి క్యూలైన్‌లో వేచి ఉన్నారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారి ఉదయం 10;30 గంటలకు కార్యాలయానికి వచ్చారు. కానీ సొంత గ్రామంలో ఉన్న వారికి ఇచ్చిన ప్రాధాన్యత పక్క గ్రామాల వారికి ఇవ్వడంలేదని బంటకుంట గ్రామానికి చెందిన అల్లప్ప, నాగేంద్ర, హనుమంతు వాపోయారు. పంచాయతీ కార్యదర్శి శివప్ప, ఆధార్ సూపర్‌వైజర్ అండ్ డిజిటల్ అసిస్టెంట్ నరేంద్రలను వారు ప్రశ్నించగా, మాకు ఇష్టం వచ్చినట్లు తీస్తాం, ఎక్కువగా మాట్లాడితే పక్క గ్రామాల వారికి చేయం, మీకు దిక్కున్నచోట చెప్పుకోండి అంటూ అధికారులు అనడంతో ప్రజలు విస్తుపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆధార్ క్యాంపు సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామాల ప్రజలకు ఆధార్ అప్‌డేట్‌కు అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ వెబినార్

**నందికొట్కూరు,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యం మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాలు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఆర్.సునీత అధ్యక్షతన డిజిటల్ పరివర్తనపై మంగళవారం అంతర్జాతీయ వెబినార్ నిర్వహించారు. యుఎస్ఏ,జర్మనీ, యూరప్ నుండి వక్తలు వివిధ అంశాలపై ప్రసంగించారు.జర్మనీలో ఎస్ఆర్‌హెచ్ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ గణేష్ తొట్టెంపూడి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ అనే అంశంపై వివరించారు. విశ్వక్‌సేనుడు,లాజిస్టిక్ మేనేజ్‌మెంట్‌లో ఆటోమేషన్ అనే అంశాన్ని వివరించారు. యుఎస్‌లోనే న్యూయార్క్‌లోని టైగర్ అనలిటిక్‌లో డేటా విశ్లేషకుడిగా పని చేస్తున్న రామకృష్ణరెడ్డి ఆధునిక వ్యాపారంలో డేటా విశ్లేషణ అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డా.బి.పరిమళాదేవి, కో-కన్వీనర్ టి.ఘాన్సిరాని, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు రవి, డాక్టర్.అన్వర్‌హుస్సేన్, రంగముని, డా.అమరావతి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే శ్రీశివయోగిసిద్ధరామేశ్వరుడు

**- నేటి నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభం**

**ఆస్పరి,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో కోరిన కోరికలు తీర్చే భక్తుల ఆరాధ్యదైవంగా వెలుగొందుతున్న శ్రీశివయోగి సిద్దరామేశ్వరస్వామిజాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఇటినా మంజునాథ్, సర్పంచ్ హరికృష్ణ,ఎంపిటిసి మౌనిక, వైసిపి మండల కన్వీనర్ బసవరాజు తెలిపారు. మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు ఈ నెల 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే జాతర ఉత్సవాల వివరాలు తెలిపారు. 9వ తేదీ నుండి 11వరకు స్వామివారి ఆలయంలో గంగపూజ, ఆకుపూజ, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహించి సాయంత్రం నందికోలు సేవా జరుగుతుందన్నారు. 12న ఉదయం పంచామృతాభిషేకం, కుంకుమార్చన, సాయంత్రం మహా రథోత్సవం, 13న స్వామివారికి ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, 14న ఉదయం పార్వతిపరమేశ్వరుల పల్లకి,నందికోలు సేవ, వీరభద్రుడు సకల బిరుదావళులతో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో రంగులు చల్లుకొని ఆనందోత్సవాల కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయని వారు తెలిపారు. జాతర సంధర్భంగ ఆలయాన్ని విధ్యుత్ దీపాలతో వైభవంగా అలంకరించారు.

# వైభవంగా కొనసాగుతున్న ధ్వజ ప్రతిష్ఠ, శిఖర కలశప్రతిష్ఠ వేడుకలు

**రుద్రవరం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరంలోని పడమటివీధిలో వెలసిన ప్రతాపరు ద్రఆంజనేయస్వామి దేవాలయ ధ్వజస్థంభప్రతిష్ఠ, శిఖరకలశప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు రెండవరోజు ఘనంగా కొనసాగాయి. ధ్వజప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం యంత్రాలకు అభిషేకం, జపాదులు, అవాహిత దేవతల హోమం, మహామంగళహారతీ, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. మధ్యాహ్నం ధ్వజస్థంభంనకు గ్రామోత్సవం నిర్వహించగా గ్రామంలోని భక్తులు నవధాన్యాలు సమర్పిస్తూ ఘనంగా పూజలు జరిపారు. ధ్వజస్థంభమునకు గ్రామోత్సవం సందర్భంగా చెక్కభజన ఏర్పాటుచేశారు. జలాధివాసం, ధాన్యాధివాసం, శయ్యాధివాసం, హోమాలు, మహామంగళహారతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలతో పాటు పలు పూజా కార్యక్రమాలను పూజారులు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తాదులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిష్ఠ వేడుకల సందర్భంగా పలు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ధ్వజప్రతిష్ఠ వేడుకల సందర్భంగా ఆలయనిర్వాహకులు అన్నప్రసాద వితరణ గావించారు.

# ప్రభుత్వం అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యతతో అందించాలి

**- ఏపీ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి**

**దేవనకొండ, ఏప్రిల్08, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు, బాలింతలకు, విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యతతో అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాపరెడ్డి సూచించారు. మంగళవారం మండలకేంద్రమైన దేవనకొండలోని అంగన్‌వాడీ కేంద్రం-1, 6 కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో టీచర్, ఆయాల రికార్డులను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. పాలు, గుడ్లు సరఫరా ఎలా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నెలలో రెండుసార్లు సరఫరా చేయాలని, ఒకసారి మాత్రమే చేసినట్లు రికార్డులు ఉన్నాయని, టీచర్ల పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. పర్యవేక్షణ సక్రమంగా చేయాలని సంబంధిత ఐసీడీఎస్ ఉన్నతాధికారులకు సూచించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. వంట మనుషులు తయారు చేసే మధ్యాహ్న భోజన పథకంలోని ఆహార పదార్థాలను రుచి చూశారు. బియ్యం, చిక్కీలు, రాగి మాల్ట్ ప్యాకెట్ల స్టాక్ పాయింట్‌ను పరిశలించార. అనంతరం చౌకదుకాణం-17 కేంద్రాన్ని సందర్శించి బియ్యం స్టాక్ రికార్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ రాజారఘువీర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజుగోపాల్, ఐసీడీఎస్ సీడీపీఓ మద్దమ్మ, మండల తహసీల్దార్ ప్రసాద్‌రాజు, మండల విద్యాశఖ అధికారులు తిమ్మారెడ్డి, విజయనిర్మలదేవి, వైద్యాధికారి కళ్యాణ్, సీహెచ్ఓ భాగ్యలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్ఐజర్‌లు షాయిదా, సునీత తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాను విమర్శించే స్థాయి జనసేనకు లేదు

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీని విమర్శించే స్థాయి జనసేన పార్టీకి లేదని మాజీ ఎంపిటిసి భాస్కర్ అన్నారు. ఆయన మంగళవారం ఆలూరు పట్టణంలో మాట్లాడుతూ కొంతమంది జనసేన నాయకులు వైకాపా గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వైకాపా స్థాపించి 15 సంవత్సరాలు దాటినా ఒంటరిగానే పోటీ చేసిందన్నారు. అలాంటి పార్టీ గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. మీ నాయకుడి మాదిరిగా నెలకు ఒకసారి చుట్టం మాదిరిగ నియోజకవర్గాన్ని చుట్టేసుకుని వస్తే అది నాయకుడి లక్షణం కాదన్నారు. ఒంటరిగా పోటీచేయలేని పిల్ల పార్టీ చంద్రబాబు ప్యాకేజ్‌కి అమ్ముడుపోయి చంద్రబాబు దగ్గర చేతులు కట్టుకుని నిలబడే స్థాయి మా నాయకుడిది కాదన్నారు. ప్రజలగుండెల్లో నాటుకుపోయిన వ్యక్తి మా నాయకుడన్నారు. ఇంతవరకు సూపర్‌సిక్స్ హామీల్లో ఒకటైన నెరవేర్చారా అని అడిగారు. హామీలను నెరవేర్చే వాటిపై దృష్టి సారించి వైకాపాపై బురదజల్లడం మానుకోవాలని హితవు పలికారు. మరోసారి ఇలాంటి విమర్శలు పునరావృతమైతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

# ఈనెల 11న నంద్యాలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ రాక

**నంద్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంలో ఇళ్లస్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీదారుల సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ ఈనెల 11న నంద్యాలకు వస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తెలిపారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో ఇంటి స్థలాల అర్జీదారుల సమావేశం మంగళవారం మహిళాసమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి ఎస్.బాబాఫకృద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఎఐటియుసి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భూమినిశ్రీనివాసులు, డి.శ్రీనివాసులు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవిలు హాజరయ్యారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇల్లులేని నిరుపేదలు అధికంగా ఉన్నారన్నారు. వారికి ఇంటిస్థలాల కోసం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మూడునెలల నుంచి దశలవారీగా అర్జీదారులతో ఆందోళనలు నిర్వహిస్తూ సచివాలయంలో, రెవెన్యూ కార్యాలయంలో వ్యక్తిగత అర్జీలు అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినప్రకారం పట్టణాల్లో రెండుసెంట్లు, గ్రామాల్లో మూడుసెంటర్లు నివాసయోగ్యంగా ఉండే ప్రాంతాల్లో ఇంటిస్థలాలు ఇచ్చి గృహనిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని రంగనాయుడు డిమాండు చేశారు.

# క్రిష్ణగిరి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ చర్యలు తీసుకోండి

**క్రిష్ణగిరి, ఏప్రిల్8, ప్రభాతవార్త**

క్రిష్ణగిరి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని యం.ఆర్.పి.యస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ హనుమంతు మాదిగ ఏ.పి.సి శ్రీనివాసులుకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా అవకతవకలకు పాల్పడి ,మెనూ ప్రకారం ఆహారం సిద్దపరచ కుండా విధ్యార్థుల,అర్ధాకలిచదువులకు కారణమైనటువంటి ప్రిన్సిపాల్ నిర్మలకుమారిపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదని వారు వివరించారు.ఫిబ్రవరి నెలలో సంఘటన జరిగితే ఇంత వరకు చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు.జరగరానిది ఏదైనా జరిగితే తప్పఅధికారులు స్పందించరా అని విచారణ పేరుతో కాలయాపన తగదు అన్నారు.ఇప్ప టికైన ఆమెపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈసంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రతి ఒక్కరు భాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు తమ భాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని, పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతగానో దోహదపడుతాయని మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. మంగళవారం స్తానిక సంతపేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నారాణస్వామి ఆధ్వర్యంలో కమీషనర్, ఎంఈఓ సుబాన్, శ్రీనువాసులు, పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు వాయు కాలుష్యాన్ని చెట్లు స్వీకరించి స్వచ్ఛమైన ఆక్సిజన్ ప్రజలకు అంధిస్తాయన్నారు.చెట్లను నాటడమే కాదు వాటిని సమ్రక్షించాల్సిన భాధ్యతను తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సాదీచాంద్‌బాష, అల్వాల రాంమూర్తి పాల్గొన్నారు.

# శ్రీవీరనాగలింగేశ్వరస్వామి 34వ ఆరాధన మహోత్సవం

**తుగ్గలి,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్ళకుంట గ్రామం సమీపాన శ్రీశ్రీశ్రీ వీర నాగమాంబ గుట్ట వద్ద వెలసిన శ్రీవీరనాగలింగేశ్వరస్వామి 34వ ఆరాధన మహోత్సవాలు గ్రామ పెద్దల సహాకారంతో నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకుడు ఈరన్నస్వామి తెలిపారు. మంగళవారం శ్రీగణపతి పూజ,పంచామృత అభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాధాలు స్వీకరించారు. అలాగే ఆరాధన మహోత్సవం సంధర్భంగా గ్రామ పెద్దలు మరియు భక్తుల ఆధ్వర్యంలో ఆలయం వద్ద రాష్ట్రస్థాయి భజన పోటీలను నిర్వహించారు.

# శ్రీసుంకులాపరమేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు

**తుగ్గలి,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎస్సీ కాలనీలో నూతనంగా విగ్రహా ప్రతిష్ట చేయడంతో మంగళవారం వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు అమ్మవారి గుడి నిర్మాణానికి తమ వంతుగా రెండు లక్షలు ఖర్చు చేశామని, ఇంకా ఆలయ అభివృద్దికి తమ వంతు సహాకారం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మోహాన్‌రెడ్డి, ఐటి అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరిగా పొట్టేళ్ళ పోటీలు

**కొత్తపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మండలంలోని ఎదురుపాడు గ్రామంలో శ్రీరామనవమి పర్వదినం, సీతారాముల రథోత్సవం సందర్భంగా గ్రామస్థుల సహాకారంతో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు మంగళవారం పొట్టేళ్ళ పోటీలు నిర్వహించారు. ఈపోటీలు హోరా హోరిగా జరిగాయి. ఈపోటీల్లో పొట్టేళ్లు ఒకదానితో మరొకటి పోటాపోటీగా తలబడ్డాయి. ఈపోటీల బరిలో సుమారు 13 పొట్టేళ్లు తలపడగా మొదటి బహుమతి రూ.8 వేలు పగిడ్యాల మండలం ప్రాతకోట లోకేష్‌కుచెందిన పొట్టేలు గెలుచుకుంది. రెండవ బహుమతి రూ.5 వేలు పగిడ్యాల గ్రామానికి ధీరా పొట్టేళు సొంత చేసుకుంది. మూడవ బహుమతి రూ.3 వేలు మిడుతూరు మండలం రోళ్ళపాడు గ్రామానికి చెందిన అంజి పొట్టేళు గెలుపొందింది. నాల్గవ బహుమతి రూ.2 వేలు పాములపాడుగ్రామానికి చెందిన రవి పొట్టేళు గెలుచుకుంది. ఈహోరా హోరి పొట్టేళ్ళ పోటీలు తిలకించేందుకు మండలంలోని అయా గ్రామాలతో పాటు నియోజకవర్గంలోని అయా మండలాల నుండి ఈపోటీలను తిలకించారు.

# గద్దెరాళ్ల మారెమ్మ దేవస్థానానికి గోమాత వితరణ

**దేవనకొండ, ఏప్రిల్08, ప్రభాతవార్త;** మండలంలోని గద్దెరాళ్ల మారెమ్మవ్వకు దాతలు గోమాతను మంగళవారం వితరణ చేశారు. బొగ్గరు కృష్ణమూర్తి, పార్వతమ్మ దంపతులు కుమారులు మధుసూదన్, రవికుమార్, గిరిప్రసాద్, వారి కోడళ్లు సంధ్య, సుమ, మనవళ్లు, మనవరాళ్ల సమక్షంలో గోమాతను ఆలయానికి అందించారు. ఈ సందర్భంగా గద్దెరాళ్ల గ్రామస్తులు మాట్లాడుతూ దాతల కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.

# ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని మండల ప్రత్యేక అధికారి రాజు, ఎంపీడిఓ చంద్రశేఖర్, ఎలక్ట్రికల్ ఏడిఏ రామసుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం పాములపాడు ఎస్సీ కాలనీలో సూర్యఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీలకు ఈపథకం పూర్తిగా ఉచితమని తెలిపారు. బీసిలకు, ఇతర కులస్థులకు రాయితీపై ఈపథకం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒక కిలోవాట్స్ రూ.30 వేలు, 2 కిలోవాట్స్‌కు రూ.60 వేలు, మూడు కిలోవాట్స్ రూ.78 వేల చొప్పున రాయితీ ఇవ్వబడుతుందని తెలిపారు. సోలార్ ప్యానల్ ఇంటిపై అమర్చుకొని వినియోగదారులు వినియోగించుకున్నాక అదనంగా ఉత్పత్తి అయ్యే విదుృత్‌ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈపథకం కొరకు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డీ రంగనాయక్, పంచాయితీ కార్యదర్శి నాగశేషులు, లైన్‌మెన్ ఆచారి , మేకల రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యం

**- కర్నూలు జిల్లా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రమేష్‌కుమార్**

**ఆదోనిలీగల్, ఏప్రిల్08, ప్రభాతవార్త;** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని, చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని కర్నూలు జిల్లా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రమేష్‌కుమార్ పేర్కొన్నారు. ఆదోని పట్టణంలోని నారాయణ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రమేష్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ వేడుకల్లో పీపీటూ (ప్రీ ప్రైమరీ), ఐదో తరగతి విద్యార్థులు తమ సర్టిఫికెట్‌లు, మెడల్స్‌ను అందుకుని తల్లిదండ్రుల సమక్షంలో పై తరగతులకు ప్రమోట్ అయ్యారు. పిల్లల ముఖాల్లో హర్షం, తల్లిదండ్రుల ఆనందం, విద్యార్థుల్లో గర్వంతో ఈ కార్యక్రమం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఏజీఎం రమేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువులో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్న లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం మరిన్ని ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ కిడ్జ్ కో ఆర్డినేటర్ జైబ, ఈ చాంప్స్ కో ఆర్డినేటర్ కౌసర్, ఏఓ రాజేంద్ర, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ ఉల్లంఘనే

**- పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి. రఫీ**

**నంద్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** దేశంలోని సుమారు 22కోట్లమంది ముస్లింల అస్థిత్వాన్ని అస్థిరపరచేలా వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింప చేసుకుందని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ బిల్లుకు, టిడిపి. జనసేన మద్దతు పలకడం ద్వారా దేశంలోని ముస్లింల మేలును కాంక్షించబోమనే విషయాన్ని రుజువు చేశాయని విమర్శించారు. ముస్లింల ఆస్తులను కాజేసే కుట్రలో భాగంగానే ఈ చట్టం తెచ్చారని, మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బిజెపి ప్రధాన అజెండా అని అన్నారు. ఈ చట్టం ముస్లింల షరియతుకు పూర్తి విరుద్ధమన్నారు. ముస్లింల అభివృద్ధికి దానంచేసిన స్థిర, చర, ఆస్తులను కేంద్రరాష్ట్రప్రభుత్వాలు తమ ఆధీనంలో ఉంచుకోవాలని, తద్వారా వారిని అణచివేసే లక్ష్యంతోనే ఇలాంటి నల్లచట్టం తీసుకువచ్చిందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 25, 26లను అపహాస్యం చేస్తూ ముస్లింలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. అన్యాక్రాంతమైన లక్షలాది ఎకరాలను తిరిగి స్వాధీనం చేసుకునేలా చట్టంలో ఎలాంటి మార్పు చేయలేదని, ఇది కేవలం బడాబాబులకు దోచిపెట్టడమేనని ఎస్ఎండి.రఫీ విమర్శించారు. ముస్లింల సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు హాని తలపెట్టి ఎటువంటి చర్యలు చేపట్టకూడదని చెప్పారు. ఎన్ఆర్‌సి బిల్లును సైతం రాష్ట్రంలో అమలుచేసేది లేదని అసెంబ్లీలో గత ప్రభుత్వం తీర్మానం చేసిందని, పార్లమెంటు ఉభయసభల్లో వక్ఫ్ సవరణబిల్లును వ్యతిరేకించడం ద్వారా దేశవ్యాప్తంగా మతసామరస్యాన్ని కాంక్షించే మేధావులు, లౌకికవాదులు, గత ప్రభుత్వంను ప్రశంసిస్తున్నారన్నారు. ముస్లింలకు ఎటువంటి నష్టం జరగనివ్వమని ఇఫ్తార్ విందులో హామీ ఇచ్చి రెండరోజులు తిరగక ముందే సవరణ చట్టానికి చంద్రబాబు మద్దతు పలికారన్నారు. చెప్పిన మాటపై ఎప్పుడు నిలబడరనే విషయాన్ని మరోసారి రుజువు చేశారన్నారు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. టిడిపిలోని ముస్లిం నాయకులు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకునిన వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, దీనికోసం పార్టీలకు అతీతంగా ఉద్యమించడానికి సిద్దంగా ఉండాలని రఫీ పిలుపు నిచ్చారు.

# పి.ఎం.ఏ.వైయూ 2.0 పథకం గృహం మంజూరుకు దరఖాస్తు

**నందికొట్కూరు,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్టు డైరెక్టర్ గృహ నిర్మాణ సంస్థ ఆదేశాల మేరకు పట్టణ మరియు గ్రామాల ప్రజలు గృహాల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చునని హౌసింగ్ డిఈ,ఏఇ తెలిపారు. దరఖాస్తుకు దృవీకరణ పత్రాలు(సిసి) 1,ఇంటి నిర్మణ స్థల దృవీకరణ పత్రాలు, కులదృవీకరణ పత్రాలతో గృహా మంజూరు కొరకు దరఖాస్తు పెట్టుకోవాలని డిఈ,ఏఇ తెలిపారు. సంభంధిత సచివాలయాల వీఆర్వో,మరియు తహసిల్దార్‌ను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# రీ-సర్వేకు రైతులు సహకరించాలి

**- మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి**

**మంత్రాలయం,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న భూముల రీ-సర్వేకు రైతులు, గ్రామ ప్రజలు సహకరించాలని మంత్రాలయంతహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు. మంగళవార ం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో రీ-సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ముందుగా గ్రామంలో పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల భూములను కొలిచి వారి పొలాలను పగడ్బందీగా ఉంచుకోవడానికే ఈ రీ-చేస్తున్నట్లు వెల్లడించారు,ఈ రీ-సర్వేపై రైతులకు ఎటువంటి అనుమానాలున్నా మాకు తెలియజేయాలన్నారు.గ్రామ సర్వేయర్లు రీ-సర్వే చేసే సమయంలో రైతులను పొలాలవద్ద ఉంచుకొని సర్వే చేయాలన్నారు.కావున రైతులు ఎవరూఅపోహాలు ఉంచుకోవద్దన్నారు.సర్పంచ్ ముక్కరన్న,ఎంపిటిసి విశాలాక్ష్మమ్మ,డిఐఓఎస్ శ్రీనివాస్‌రాజు,డిటి సరస్వతి,మండల సర్వేయర్ అశోక్,విఆర్ఓలు ఆనందు,ప్రభాకర్,గ్రామ సర్వేయర్లు తిమ్మేష్,ఉరుకుందాచారి,నాగమణి,శోభ పాల్గొన్నారు.

# 4వవార్డులో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎన్ఎండి.ఫిరోజ్

**నంద్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార ప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని 4వ వార్డు టిడిపి ఇంచార్జి షేక్‌మజీద్ ఆధ్వర్యంలో 4వవార్డులో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు



పాటించాలని సూచించారు. నంద్యాల 4వవార్డులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని షేక్‌మజీద్‌ను అభినందించారు. రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్ ఆదేశాల మేరకు నంద్యాలలోని ప్రధాన కూడళ్లలో చలువపందిర్లు, వివిధ ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ప్రభుత్వం తరపున ఏర్పాటుచేశామన్నారు. స్వచ్ఛంధసంస్థలు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డియాలరంగప్రసాద్, బాషాఖాన్, బింగుమల్లెశ్యాం సుందర్‌గుప్తా, ఉప్పరిసురేష్‌కుమార్, బద్రిశెట్టిరవి, చిన్నయూసూఫ్, చిన్నసలాం, సునీల్, హల్దీరామ్, ఆనంద్‌కుమార్, వాహిద, ఖాజ, సోహెల్, షఫీ ఉల్లా, ఖాదర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.


## టెండర్ నోటీసు

## బేతంచెర్ల నగర పంచాయితీ

బేతంచెర్ల, తేదీ. 08.04.2025.

బేతంచెర్ల నగర పంచాయతీ లో నగర పంచాయితీ వారు పరిపాలనా విధులు నిర్వహణ నిమిత్తము తేదీ 01-04-2025 నుండి తేదీ 31-03-2026 వరకు అద్దె ప్రతిపాదికన ప్రైవేటు కారును బాడుగకు తీసుకొనుటకు కొటేషన్లు కోరబడుచున్నవి.

| వ.నెం. | పనిపేరు | అంచనా మొత్తం | దరవత్తు మొత్తం | షెడ్యూలు ఖరీదు |
|---|---|---|---|---|
| 1 | బేతంచెర్ల నగర పంచాయతీలో నగర పంచాయతీ కమిషనర్ వారు పరిపాలనా విధులు నిర్వహణ నిమిత్తము అద్దె ప్రతిపాదికన ప్రైవేట్ కారును సరఫరా చేయుటకు (సాధరణ నిధులు) | రూ.35,000/- నెలకు | రూ.7,000/- | రూ.1000/- |

నిబంధనలు :-

1) నెల ఒక్కటికి రూ.35,000-లు కారు అద్దె క్రింద చెల్లించబడును (నెల ఒక్కటి 2500 K.M).
2) సరఫరా చేయవలసిన వాహనము టాక్సీ అయి ఉండవలెను. డ్రైవరుకి డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జి కలిగి ఉండవలెను.
3) రూ.35,000-లలో డిజిల్ ఖర్చు, డ్రైవరు బత్తా మరియు కారు బాడుగా కలిపి ఉండను.

టెండర్ షెడ్యూల్డ్ :-

i. టెండరు షెడ్యూలు జారీ చేయు తేది : 09.04.2025
ii. టెండరు షెడ్యూలు చెల్లించుటకు చివరి తేది : 16.04.2025
iii. టెండరు దాఖలు చేయుటకు చివరి తేది : 16.04.2025 మధ్యాహ్నము 3.00 గం||ల వరకు.
iv. టెండరు ఓపెన్ చేయు తేది 16.04.2025 మధ్యాహ్నము 3.00 గం||ల తరువాత.

వచ్చిన టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని కమిషనర్, బేతంచెర్ల నగర పంచాయితీ వారికి అధికారము గలదు.

కమిషనర్, బేతంచెర్ల నగర పంచాయితీ

## BETHAMCHERLA NAGARAPANCHAYATH

Roc No: 375/E1/2025, Dated:-09.04.2025

**Expression of Interest (EOI)**

Sealed Expression of Interest (EOI) from the experienced and interested consultants for preparation of Detailed Project Reports (DPRs) on "Construction of CC Roads, CC Drains, Pipelines, Electrification works in Bethamcherla Nagara panchayath".

**Last Date for Submission of Application: 16-04-2025, i.e, 7th Day by 5.00 PM**

The Municipal Commissioner, Bethamcheria Nagara panchayath, reserves the right to cancel, reject or postpone or fix up any special conditions for all applications without any reasons or thereof.

For More details please contact cell: 9885677424, 7780141166.

**Municipal Commissioner, Bethamcheria Nagara panchayath**

## BETHAMCHERLA NAGARAPANCHAYATH

Roc No: 375/E1/2025, Dated:-09.04.2025

**Expression of Interest (EOI)**

Sealed Expression of Interest (EOI) from the experienced and interested consultants for Third party quality control assurance for development works 1.e; Roads, Drains, Water Supply & Sanitary Works & Electrical Works in Bethamcherla Nagara panchayath".

**Last Date for Submission of Application: 16-04-2025, i.e, 7th Day by 5.00 PM**

The Municipal Commissioner, Bethamcherla Nagara panchayath, reserves the right to cancel, reject or postpone or fix up any special conditions for all applications without any reasons or thereof.

For More details please contact cell: 9885677424, 7780141166.

**Municipal Commissioner, Bethamcheria Nagara panchayath**

# పిఎం సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పించండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త ప్రతినిధి**

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు మున్సిపల్ కమీషనర్లు, హౌసింగ్‌ఎఇ, ఆర్‌డిఓలను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతికుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 5లక్షల 67వేల విద్యుత్ వినియోగదారులు ఉన్నారన్నారు. అందులో 95,747 మంది ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారులు ఉండగా నేటివరకు 87,632 ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారులు సూర్యఘర్ సోలార్ ప్యానెల్ కనెక్షన్ల కోసం పేర్లు నమోదు చేయించుకున్నారన్నారు. పిఎం సూర్యఘర్‌కు సంబంధించి ప్రతినియోజకర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ పలకలు ఏర్పాటు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించి లక్ష గృహాలకు సోలార్ ప్యానెల్ ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవవాలని కలెక్టర్ ఆదేశించారు. ఒకకిలోవాట్ యూనిట్ ఏర్పాటుకు రూ.70వేలు వ్యయం కాగా అందులో రూ.30వేలు, రెండు కిలోవాట్‌లకు రూ.1.40లక్షలు వ్యయం కాగా అందులో రూ.60వేలు, మూడు కిలోవాట్ యూనిట్ల ఏర్పాటుకు రూ.2.10లక్షలు వ్యయం కాగా అందులో రూ.78వేలు సబ్సిడీ అందుతుం



దన్నారు. రాష్ట్రప్రభుత్వం నుంచి బిసిలకు రూ.20వేల సబ్సిడీ ఇచ్చే సదుపాయం ఉందన్నారు. ఎస్‌సి,ఎస్‌టిలకు ఉచితంగా సోలార్ పలకలు ఏర్పాటుచేస్తారన్నారు. ఒక కిలోవాట్ సోలార్ పలకల ఏర్పాటు ద్వారా రోజుకు 4యూనిట్లు, రెండు కిలోవాట్ల సోలార్‌ఫలకల ద్వారా రోజుకు 8యూనిట్లు, 3కిలోవాట్ల సోలార్ పలకల ద్వారా 12యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందన్నారు. ఉత్పత్తి అయిన విద్యుత్‌లో వినియోగదారుడు వాడుకున్న విద్యుత పోగా యూనిట్‌కు రూ.2.9పైసలు చొప్పున వినియోగదారుడికి వచ్చే అవకాశముందన్నారు. పలకల ఏర్పాటుకోసం బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వినియోగదారులకు వివరించేలా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను ఆదేశించాలని విద్యుత్ ఇఇ, డిఇలకు కలెక్టరు సూచించారు. మండలాల్లో స్థానికంగా ఉన్న వెండర్లను గుర్తించి ఆయా ప్రాంతాలకు కేటాయించాలని కలెక్టరు సూచించారు. నమోదు చేసుకున్న వినియోగదారులకు ఆలస్యం లేకుండ వినియోగదారుడు దరఖాస్తు చేసుకున్న 25రోజులలోపు ప్రాసెస్ చేసి వినియోగదారుడి ఇంటిపై సోలార్ ప్యానెల్ ఏర్పాటుచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారుల ఇళ్లను పలకల ఏర్పాటుకోసం అద్దెరూపంలో ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. అడుగుకు రూ.1చొప్పున రుసుము చెల్లించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకు ఒక కిలో వాట్‌కు 100చదరపు అడుగులు, రెండు కిలోవాట్లకోసం 200చదరపు అడుగులు, మూడు కిలోవాట్ల కోసం 300చదరపు అడుగుల స్థలం అవసరమవుతుందన్నారు. అందుకు వినియోగదారులకు టామ్‌టామ్ ద్వారా సదరు విషయాని ్న తెలియజేయాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. వినియోగదారుడు దరఖాస్తు ఇచ్చిన వెంటనే పోర్టల్‌లో నమోదు చేసి ఏడురోజులలోపు రుణసదుపాయం కల్పించాలన్నారు. పంట రుణం పొందిన లబ్దిదారులకు కూడ ఈపథకం వర్తించే అవకాశముందన్నారు. వీటి ఏర్పాటుకోసం ఆధార్‌కార్డు, విద్యుత్ మీటరు నెంబరు అవసరం ఉంటుందన్న అంశాన్ని వినియోగదారులకు తెలియజేయాలని కలెక్టరు ఆదేశించారు.

# పూర్తి అద్వాన స్థితికి చేరిన ఏరూరు రహదారి

**: ప్రాజెక్టు పంచాయతీ రాజ్ అధికారులు ఉన్నట్ల లేనట్లా**

**చిప్పగిరి, ఏప్రిల్, 08, ప్రభాతవార్త :**

కొన్ని శాఖల అధికారుల పనితీరు తో కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏరూరు గ్రామస్తులు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామానికి రోడ్లు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పే మాటలు ఎందుకు పాటించడం లేదని వారు ప్రశ్నించారు. మండలంలోని ఏరూరు వెళ్లే రోడ్డు పూర్తి అద్వాన స్థితికి చెర్రీ ప్రయాణికులు నరకయాతన పడుతున్నారని దీంతో గర్భిణీ స్త్రీలు ఆసుపత్రి వరకు ఆటోలలో వెళ్ళలేక మధ్యలో దారిలోనే కాన్పులు అయినా సంఘటనలు చోటు చేసుకున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారంలో ఏరూరు గ్రామానికి చెందిన వ్యక్తికి రాత్రి అనారోగ్యంతో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా రోడ్డు మార్గాన మరణించినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు లేక విద్యార్థులు బడులకు వెళ్లాలంటే బస్సులు రాక ఆటోలు రాక పిల్లలు బడులు మానుకునే పరిస్థితి తయారయింది అన్నారు. అయినను నిబంధనల ప్రకారం పాటించి రోడ్డు మరమ్మతులు లేక తారు రోడ్డు నిర్మాణాలు చేపట్టుటకు కృషి చేయాల్సిన ప్రాజెక్టు పంచాయితీ రాజు అధికారులు ఉన్నట్ల లేనట్లా అని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం అభివృద్ధి కోసం అధికారంలోకి వచ్చిన పది మాసాలలో గ్రామాలకు సిసి రోడ్లు, త్రాగునీటి పరిష్కారానికి,



మరియు గ్రామీణ రోడ్ల నిర్మాణానికి చేపట్టాలని స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సమావేశాల్లోనూ అలాగే ఎమ్మెల్యేలు మంత్రుల సమావేశాల్లోనూ ఆదేశాలిస్తున్న ఆదేశాలు ఎందుకు చిప్పగిరి మండలంలో అమలు కావడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రాజెక్టు పంచాయతీ రాజ్ అధికారులు చర్యలు తీసుకొని ఏరూరు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ఈ రోడ్డుపై సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కూడా కోరుతున్నారు

## మంత్రి నిమ్మలకు ఘన స్వాగతం పలికిన టీడీపీ నేతలు



**కోడుమూరు,ఏప్రిల్ 8, ప్రభాతవార్త ః**

రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రామనాయుడుకు మంగళవారం కోడుమూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జు డి.విష్ణువర్ధన్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లాలో ఉన్న నీటి పారుదల సౌకర్యాలను, హంద్రీ నీవా కాల్వలను సందర్శించేందుకు ఒక రోజు పర్యటనలో కరూ ్నలు జిల్లాకు వచ్చారు. ఇందులో భాగంగా తన పర్యటనను ముగించుకొని కోడుమూరు మీదుగా కరూ ్నలుకు వెళు ్తన్న మంత్రి నిమ్మల రాక సందర భంగా ఇక్కడి నేతలు మంత్రికి అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం నేతలు కోడుమూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న నీటి పారుదల సౌకర్యాలపై నెలొన్న సమస్యలపై టీడీపీ నేతలు మంత్రికి వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు గాజులదిన్నె ప్రాజెక్టు చైర్మన్ కె.యి మల్లికార్జునగౌడ్,బి.గోపాల్‌నాయుడు, ఇ.రవీంద్రగౌడ్, గంగాధర్‌నాయుడు,బలరామ్,ఇ.బడెసాగౌడ్,ఎల్లప్పనాయుడు,సెంట్రింగ్ క్రిష్ణ(బొడెన్న),మాల మునుస్వామి, రాఘవేంద్రగౌడ్, బాలక్రిష్ణ, నారాయణ, గిడ్డయ్య, కన్నూరు మధు, ప్యాలకుర్తి వెంకటేష్, సీతారాముడు, రాముడు, నారాయణ, బ్రిటీష్ రాముడు, మధు, తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీ నివా కాలువకు తూము ఏర్పాటు చేయాలి

**: మంత్రి నిమ్మలకు వినతి పత్రం అందించిన, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు**




**చిప్పగిరి , ఏప్రిల్, 08, ప్రభాతవార్త :**

హంద్రీ కాల్వకు తూము ఏర్పాటు చేసి ఆలూరు ఉపకాల్వకు సాగునీరు అందించాలని జల వనరుల శాఖ నిమ్మల రామానాయుడు ను గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ జెడ్పిటిసి జిల్లా సంఘం అధ్యక్షుడు మీనాక్షి నాయుడు కోరారు. మంగళవారం అనంతపురం జిల్లా గుంతకల్ రైల్వే గెస్ట్ హౌస్ లో మంత్రిని కలిసి వినతి పత్రం అందించారు. 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందరితోము ఏర్పాటు కోసం రెండు కోట్లు మంజూరు చేసి టెండర్లను నిర్వహించారు. 2019లో జగన్ సర్కార్ అధికారంలోకి రావడంతో టెండర్ రద్దు చేశారు. దీంతో ఆ పనులు ఆగిపోయాయని వారు మంత్రికి వివరించారు. జగన్ సర్కార్ కాలంలో చిప్పగిరి మండలం వద్ద రూ 53 కోట్ల తో నిర్మిస్తున్న జలాశయం నిర్మాణ పనులు, రూ 10 కోట్లతో చిప్పగిరి నుంచి దౌల్తాపురం నంచర్ల మీదగా నిర్మిస్తున్న మద్దికేర రోడ్డు నిధులు లేక ఆగిపోయాయని వారు వివరించారు. చిప్పగిరి నుంచి ఏలూరు దేగులపాడు, నేమ్ కల్ తిమ్మాపురం, రామదుర్గం కుందనగుర్తి, సంఘాల గ్రామాలకు వెళ్లే రహదారులు కంకరలేచి, మోకాళ్ళ లోతు గుంతలు పడ్డాయని మంత్రికి వారు చెప్పారు. దశాబ్దాల నాటి బంటనహాల్ గుంతకల్ రహదారిని వెంటనే నిర్మించాలని వారు కోరారు. పై రహదారులకు నిధులు మంజూరు చేసి వెంటనే పనులు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సర్పంచ్ పురుషోత్తం, నరసింహులు, బటనహాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగంగా.. మద్యం సేవించడం నేరం

- **అర్ధరాత్రి వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు**
- **మంత్రాలయం పవిత్రతకు భంగం కలిగించరాదు**
- **మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులు**

**మంత్రాలయం,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:**



బహిరంగంగా మద్యం సేవించడం నేరమని అదీ పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేత్రంలో సేవించడం పెద్ద నేరమని మంత్రా లయం సిఐ పుల్లెం రామాంజులు అన్నారు.సోమవారం అర్ధరాత్రి మంత్రాలయంలో ప్రత్యేక వాహనాల తనిఖీ చేశారు.ఇందులో బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగరిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.మంత్రాలయంలోని ఆర్‌టిసి బస్టాండ్‌వద్ద కర్ణాటకలోని రాణిబెన్నూర్ గ్రామానికి చె ందిన వినాయక,చేతన్, బసవన్న,విశ్వనాథ్ అనే నలుగురు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవిస్తున్నట్లు గమనించి వారిపై కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా మంత్రాలయంలోని ప్రధాన రహదారి గుండా తోపుబండ్ల వ్యాపారులకు అవగాహన కల్పించామన్నారు. రోడ్లపై బండ్లు ఉంచకుండా ప్రయాణికులకు, భక్తులకు ఇబ్బందులు లేకుండా వేరేచోట వ్యాపారం చేసుకోవాల న్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు.మంత్రాలయం పవిత్రతకు భంగం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

## కొలిమిగుండ్లలో నూతన కార్యవర్గ సమావేశం

**కొలిమిగుండ్ల, ఏప్రిల్8, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు ఉమ్మడి కరూ ్నలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు హాజరయ్యారు. కొలిమిగుండ్ల మండల వైఎస్సార్‌సీపీ నూతన మండల కార్యవర్గ సభ్యులందరికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది నెలల కాలంలో టీడీపీ కక్షసాధింపు చర్యలను ఎదుర్కొని, ఎదురొడ్డి నిలబడ్డ ప్రతిఒక్క వైసీపీ కార్యకర్తకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కార్యకర్తల్లో ఉత్తేజం నింపారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే కార్యకర్తల కోసం 2.0 విధానాన్ని ఏర్పాటు చేయబోతున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ప్రజా సంక్షేమం కోసం కార్యకర్తలను విస్మరించడం జరిగిందని ప్రజా సంక్షేమ పథకాలను అందించినా కూడా వైసీపీ ఓటమికి కారణాలు తెలుసుకుంటున్నామని సంక్షేమ పథకాలు భ్రమతో ప్రజలను మోసగించి అధికారంలోకి చంద్ర బాబు అధికారంలోకి వచ్చారన్నారు. వైసీపీ కార్యకర్తల సంక్షేమమే పార్టీ ధ్యేయమని కష్టకాలంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని తెలియజేశారు. బనగానపల్లె నియోజకవర్గంలో పరిశ్రమలకు ప్రోత్సాహం అందించిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని నాయకులు, కార్యకర్తలు నాడు పరిశ్రమల అభివృద్ధికి సహకరించాలంటూ చేతులు కట్టుకుని ప్రార్థించినా సిమెంట్ పరి శ్రమ యాజమాన్యాలు పట్టించుకోవడంలేదని ఈ సందర్భంగా వారు తెలిపారు. నాడు సిమెంట్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణకు మొకాలొడ్డిన బీసీ



జనార్ధన్‌రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని టీడీపీ నాయకుల కనుసన్నల్లో వ్యవహరిస్తున్న పోలీస్ వ్యవస్థ, పోలీసుల వ్యవహారం ఇలాగే కొనసాగితే పోలీస్‌స్టేషన్‌ను ముట్టడిస్తామన్నారు. నేడు కూటమి ప్రభుత్వానికి ఏకపక్షంగా వ్యవహరిస్తున్న సిమెంట్ పరిశ్రమ యాజమాన్యాలు వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సిమెంట్ పరిశ్రమ యాజమాన్యాలు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

## ఇండస్ట్రీస్ తెచ్చి వలసలు నివారించేందుకు కృషిచేస్తున్నాం

**- మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్తః**

ఇరిగేషన్ మంత్రి కర్నూలు జిల్లాకు ఇంచార్జీ మంత్రిగా ఉండడం సంతోసించే విషయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. డిడిఆర్‌సి సమావేశంలో ఇంచార్జీ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి ఆయన పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధిపై సమీక్షించిన అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. ఇరిగేషన్ మంత్రిగా మంత్రి నిమ్మల రామానాయుడు ఇండస్ట్రీస్‌కు సంబంధించి తాను ఇద్దరం జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాం దుకు కృషిచేస్తున్నామన్నారు. నీటి వనరులు పుష్కలంగా ఉంటే పరిశ్రమలు వచే ్చందుకు ఎంతోఅస్కారం ఉంటుందన్నారు. పరిశ్రమలు రావడం వల్ల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. ఫలితంగా జిల్లాలో సంపద పెరిగి వలసలు తగ్గిపోతాయనా ్నరు.

## భక్తులతో కిక్కిరిసిన మూల పెద్దమ్మ తల్లి ఆలయం...

**- మొక్కులు తీర్చుకోవడానికి పోటెత్తిన భక్తులు**

**గడివేముల, ఏప్రిల్08, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన గడివేములలో మంగళవారం నాడు మూల పెద్దమ్మ ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. జాతర నుంచి నాలుగు మంగళవారాల వరకు వారాలు చేయడం ఆనవాయితీ. మంగళవారం మొదటివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో మూల పెద్దమ్మ ఆలయానికి చేరుకుని పిండి వంటలతో తయారు చేసిన నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎండవేడిమిని సైతం లెక్కజేయకుండా జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి ఆకుపూజలు గావించి కుంకుమ, పసుపు, చీర, పూలదండలు సమర్పించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి, ఆలయ ఈవో రామలింగారెడ్డి, ఆలయ సిబ్బంది రామసుబ్బయ్య తగు ఏర్పాట్లు చేశారు. గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

**- కాసేపు ట్రాఫిక్ జామ్..:** మూల పెద్దమ్మతల్లి జాతర మొదటి మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో మండలకేంద్రమైన గడివేములలోని పాత బస్టాండులో కాసేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది. విషయం తెలుసుకున్న పోలీసు సిబ్బంది పాత బస్టాండు సెంటర్‌కు చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.


## వృషభరాజముల యజమానులకు భోజన వసతి కల్పించిన ఎంపి బైరెడ్డి శబరి

**పగిడ్యాల,ఏప్రిల్ 8,ప్రభాతవార్త**

శ్రీరామనవమి పండుగ సందర్భంగా పగిడ్యాలలో సీనియర్ విభాగం వృషభరాజముల బలప్రదర్శన పోటీలను నిర్వాహకులు మంగళవారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వృషభరాజముల యజమానులకు బలప్రదర్శనపోటీలను తిలకించేందుకు విచ్చేసిన రైతులకు ప్రజలకు ఉచితంగా భోజన వసతిని టిడిపి మాజీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి కూతురు నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, పార్లమెంటు టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కల్పించారు. అయితే టిడిపి నాయకులు పండుగ జయరామిరెడ్డి, మధ్యహ్నాం జయభారత్‌రెడ్డి, అంబటి రామకృష్ణ, పల్లె జగదీశ్వరెడ్డిల ఆధ్వర్యంలో భోజన సదుపాయాన్ని కల్పించారు. వృషభరాజముల యజమానులకు రైతులుకు ఉచితంగా భోజన వసతి కల్పించిన మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డికి, ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి కృతజ్ఞులు తెలిపారు.

## బీరవోలులో టిడిపికార్యకర్త మృతికి ఎంఎల్‌ఏ జయసూర్య సంతాపం

**పగిడ్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



పగిడ్యాల మండలం బీరవోలులో గుండెపోటుతో అకస్మికంగా టిడిపి కార్యకర్త రఫీ (45) మృతి చెందారు. సమాచారం తెలియడంతో మంగళవారం ఎంఎల్‌ఏ జయసూర్య రఫి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళ్ళు అర్పించారు. మృతికి సంతాపంతోపాటు ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పుల్యాల రాజశేఖరెడ్డి, టిడిపి నాయకులు బొగ్గుల దామోదరెడ్డి, విజయకుమార్ చౌదరి, హనుమంతు, ఎల్లస్వామి, రామకృష్ణ, లింగన్న, చాకలి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొనా ్నరు.

## స్థలం వివాదంపై సీఐడీ ఏఎస్పీ విచారణ



**హాలహర్వి, ఏప్రిల్08, ప్రభాతవార్త;**

మండలంలోని మెదేహాల్ గ్రామంలో స్థలం వివాదంపై సీఐడీ అడిషనల్ ఎస్పీ పూజిత మంగళవారం విచారణ చేపట్టారు. మెదేహాల్ గ్రామంలో ఇందిరమ్మ అనే మహిళకు సంబంధించిన ఇంటి స్థలంలో ఇంటిని కూల్చి ఆ ఇంటి స్థలంలో కొంతమంది గ్రామస్తులు సీసీ రోడ్డు నిర్మించారని బాధితురాలు ఇందిరమ్మ సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు మంగళవారం సీఐడీ ఏఎస్పీ గ్రామంలో పర్యటించి స్థలం విషయంపై గ్రామస్తులను, రెవెన్యూ అధికారులను విచారించింది. ప్రభుత్వ స్థలంలోనే సీసీ రోడ్డు నిర్మించడం జరిగిందని ఇందిరమ్మ ఇంటిని కూల్చలేదని తహసీల్దార్ నజ్మాభాను సీఐడీ ఏఎస్పీకి తెలిపారు. ఈ విషయంపై పూర్తిస్థాయి నివేదికను తమకు పంపాలని సీఐడీ ఏఎస్పీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాలహర్వి ఎస్ఐ చంద్ర, మండల సర్వేయర్ శ్రావణభార్గవి, ఆర్ఐ మహేష్, వీఆర్వో వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ చౌడేశ్వరి జ్యోతి మహోత్సవం



**బేతంచెర్ల, ఏప్రిల్8, ప్రభాతవార్త:**

పట్టణ సమీపంలోని కొలుములపల్లె రహదారిలో వెలసిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిమాత జ్యోతి మహోత్సవం సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. ముందుగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం వందలాది మంది భక్తులు గ్రామ దేవత సుంకులాపరమేశ్వరి ఆలయం వద్ద నుండి చౌడేశ్వరిమాతకు జ్యోతులను మొక్కుగా తీసుకునివెళ్లడం జరిగింది. ఇందులో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అర్థరాత్రి నుండి ప్రారంభమైన జ్యోతుల ఉత్సవం మంగళవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్నాయి. జ్యోతుల సమర్పణ అనంతరం వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నాం వేలాది మంది భక్తులకు ఆలయ నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది.



## జూన్ నాటికి హంద్రీనీవా ప్రాజెక్టుకు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి

**- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి**



**పత్తికొండ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

వచ్చే జూన్ నాటికి హంద్రీనీవా ప్రాజెక్టుకు సంభధించి తక్షణం చేయవలసిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పత్తికొండ నియోజకవర్గ మద్దికెర శివారు ప్రాంతంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ ఘనస్వాగతం పలికారు. అనంతరం పత్తికొండ బైపాస్‌లో గల వినాయకఘాట్ వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువ వెడెల్పు పనులను స్తానిక ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్‌తో కలిసి మంత్రి పనులు పరిశీలించారు. దూదేకొండ గ్రామ శివారు పరిధిలోని హంద్రీనీవా ప్రధాన కాలువ కి.లో.114 వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద జలవనరులశాఖ ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతు వచ్చే జూన్ నాటికి హంద్రీనీవా ప్రాజెక్టు సంభధించిన పనులు పూర్తి చేస్తామన్నారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలకు సంభధించి జీవనాడీ అయిన హంద్రీనీవా ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాడని తెలిపారు. అందు వలనే రాష్ట్రంలో ఇంతకు ముందు ఎన్నడులేని విధంగా కనివిని ఎరుగని రీతిలో ఏడాది బడ్జెట్‌లో అత్యధికంగా హంద్రీనీవాకు రూ.3243 కోట్లు కేటాయించారని మంత్రి గుర్తుచేశారు. హంద్రీనీవా పాపానికి జాప్యానికి రాయలసీమ ముద్దు బిడ్డననే చెప్పుకునే జగన్ ముమ్మాటికి కారణమని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హాయాంలో హంద్రీనీవాకు సంభధించి 80శాతం పనులు పూర్తి అయితే జగన్ 5ఏళ్ళ పాలనలో ఒక్కశాతం పనులు కూడా పూర్తిచేయలేక చేతులు ఎత్తేశారని విమర్శించారు. ఈరకంగా రాయలసీమ ప్రజల పాలిట జగన్ ద్రోహిగా మిగిలిపోయారని మంత్రి తెలిపారు. 2014-19 టిడిపి పాలనలో హంద్రీనీవాకు రూ.4 వేల కోట్లు ఖర్చు పెడితే వైసిపి పాలనలో కేవలం రూ.500ల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని ఆయన తెలిపారు. హంద్రీనీవాలో 3850 క్యూసెక్యూల సామర్థ్యం ఉన్న మోటర్లను సైతం పూర్తిస్థాయిలో వైసిపి ప్రభుత్వం ఉపయోగించుకోలేదని మంత్రి తెలిపారు.

## రామళ్లకోటలో విద్యుత్‌షాక్‌కు గురై యువరైతు మృతి

**వెల్దుర్తి,ఏప్రిల్8, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రామళ్లకోట గ్రామానికి చెందిన యువరైతు సంజామల మహమ్మద్ రసూల్ (21)విద్యుత షాక్‌కు గురై మంగళవారం మృతిచెందారు.తమకున్న ఒకటిన్నర ఎకరా పొలంలో కనకాంబరాల పూలను సాగుచేస్తూ తల్లితండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ జీవనం సాగిస్తున్నాడు.రోజువారి లాగే తను సాగుచేస్తున్న పూలపంటకు నీళ్లు కట్టేందుకు వెళ్లాడు.అయితే మోటర్ వేసేందుకు స్టాటర్‌ను ముట్టుకోవడంతో విద్యుత్‌షాక్ తగిలి అపస్మారకస్థితికి చేరుకున్నాడు.ఇది గమనించిన చుట్టుప్రక్కల పొలాల రైతులు కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా వారు అతన్ని వెల్దుర్తి సిహెచ్‌సికి వైద్యసేవలకై తరలించారు.వెల్దుర్తి సిహెచ్‌సిలో వైద్యులు వైద్యపరీక్షలు చేసి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.మృతునికి తల్లితండ్రులు,ఒక అక్క ఉంది.ఇతనికి ఇంకా పెళ్లి కాలేదు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారి వెల్దుర్తి సిహెచ్‌సికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ విద్యుత్ ప్రమాదంపై మృతుని తండ్రి సంజామల మాభాష ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు..

## వైసిపి మండల కమిటి ఎకగ్రీక ఎన్నిక అద్యక్షులుగా బివి, భీమిరెడ్డి రమాదేవిలు

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 8, ప్రబాతవార్త :**



వైయస్‌ఆర్ కాంగ్రెస్ వారికి అనుబందాల విబాగాలను ఎంపిక చేస్తుంది అందులో బాగంగా కోవెల కుంట్ల మండల పార్టి అద్యక్షులు గాబివి.నాగార్జునరెడ్డి, మహిళా అద్యక్షురాలుగా బిజినవేముల గ్రామానికి చెందిన ప్రస్తుత మండలాఅద్యక్షురాలైన బామిరెడ్డి రమాదేవిని ఏకగ్రీవముగా ఎంపిక చేశారు.గతంలో మండల పార్టి అద్యక్షులుగా బివినాగార్జునరెడ్డి కొనసాగేవారు తిరిగి అయననే పార్టి మండల అద్యక్షులుగా మాజీ యంయల్ఎ కాటసానిరామిరెడ్డి ఎంపిక చేశారు అలాగే ప్రస్తుతము కోవెలకుంట్ల మండలాద్యక్షురాలుగా ఉంటున్న బీమిరెడ్డి రమాదేవిని పార్టి మహిళా అద్యక్షురాలుగా కూడా ఎంపిక చేశారు.

